నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
శనివారం 25 అక్టోబర్ 2025
పేజీలు 14



## ప్రారంభానికే పరిమితమైన
# మిగులు జలాల పథకం!

- ఈ సారైనా చెరువుల అనుసంధాన పనులు జరిగేనా..!
- మిగులు జలాలు వృధాగా సముద్ర పాలు
- ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వేడుకోలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:**
గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలోని మండలం కలవ గుంట పరిసర ప్రాంతంలో ఉన్న ఎన్టీఆర్ జలాశయం నిండి ఆ నీరు వృధాగా సముద్ర పాల అవుతున్నాయి. ఈ వృధా నీటిని సముద్ర పాలు కావడంతో నియోజకవర్గ రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఎన్టీఆర్ జలాశయం నుండి వృధాగా పోతున్న నీటిని చెరువులకు మళ్ళించాలని ఈ నియోజకవర్గ ప్రజలు గత ప్రభుత్వాలకు పలుమార్లు మొరపెట్టుకున్నారు. జనాశయంలోని నీరు చెరువులకు లింక్ ఛానల్ ద్వారా నీటి మళ్లించాలని పథకం ప్రారంభించిన పనులకు మాత్రమే పరిమితమైంది 34 చెరువులకు అనుసంధానం చేయాల్సిన ఈ పథకాన్ని ఒక చెరువుకు మాత్రమే పరిమితమైంది..చిత్తూరు నగరానికి తాగునీరు అందించే లక్ష్యంతో1997 అప్పటి ప్రభుత్వం ఎన్టీఆర్ జలాశయాన్ని ప్రారంభించి 2004 సార్ నమస్తే సార్ సంవత్సరంలో పూర్తి చేసింది. చిత్తూరు నగర త్రాగునీటితో పాటు, గంగాధర్ నెల్లూరు, పూతలపట్టు నియోజకవర్గం పరిధి లోనీ 34 చెరువులకు జలాశయం నుండి నీరును అందించేందుకు 5 కోట్ల రూపాయలతో టెండర్లను వేయడం జరిగింది. అయితే అప్పటినుండి 13 సంవత్సరాల వరకు మిగతా 2లో..



## మేయర్ అనురాధ దంపతుల హత్య కేసులో దోషులను వెల్లడించిన న్యాయస్థానం..

- 27న శిక్ష ఖరారు చేయనున్న న్యాయస్థానం..
- ఐదు మంది దోషులను అదుపులోకి తీసుకోవాలని పోలీసులకు ఆదేశం..

5లో..

## వక్స్ బోర్డు రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్.**
ఆంధ్రప్రదేశ్ వక్స్ బోర్డు రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన ముతవల్లీలు, నిర్వహణ కమిటీల కోసం వక్స్ రికా ర్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమం రేపటి రోజు స్థానిక కలెక్టరేట్లోనే వివేక్ భవన్ నందు సమావేశ మందిరంలో ఉద యం 10 గంటలకు కార్యక్రమాలనునిర్వహించడం జరుగుతుందని , జిల్లా కలెక్టర్,ఏపీ వక్స్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ , తదితరులు పాల్గొంటారు పై ప్రకటనలో తెలిపారు.

## ఈత కోసం వెళ్ళిన నలుగురు బాలురు గల్లంతు

- ఒక బాలుని శవం లభ్యం
- డ్రోన్ల సహాయంతో ముమ్మరంగా గాలింపు చర్యలు

8లో..



8 లో

## తిరుమలలో జలకళ సంతరించుకున్న జలాశయాలు

# ప్రారంభానికే పరిమితమైన మిగులు జలాల పథకం..!

మొదటిపేజీ తరువాయి



చెరువుల అనుసంధాన పథకాన్ని అమలుకు నోచుకోలేదు. 2017లో చెరువుల అనుసంధాన పనులను అప్పటి అధికారంలో ఉన్న ప్రభుత్వం పనులను మంజూరు చేసింది. అయితే అప్పటి శాసన సభ్యురాలు, మంత్రి అయిన గుమ్మడి కుతుహులమ్మ ఈ పథకాన్ని రూపకల్పన చేశారు. చెరువుల అనుసంధానం పనులను శంకుస్థాపనతో ప్రారంభించారు. మొదటి విడతగా నాలుగున్నర కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసి పనులు ప్రారంభించారు. కాల్వపనులను 8 రీచులు గా విభజించి గుత్తా దారులకు అప్పగించారు. గంగు పల్లి చెరువు వరకు 5 రీచ్ పనులను పూర్తి చేశారు. అయితే 6వ రిచ్ పనులను మధ్యలో నిలిపివేశారు. దీంతో చెరువుల అనుసంధాన పనులు గంగుపల్లి చెరువు వరకే పరిమితం అయింది. మిగిలిన చెరువు పనులను ప్యాకేజీల పనులు చేశారు. అయితే ప్రభుత్వాలు మారడంతో చెరువు అనుసంధాన పనులు ప్రారంభించిన గుత్తాదారులకు సకాలంలో బిల్లులు మంజూరు కాకపోవడంతో అర్ధాంతరంగా పనులను మధ్యలో నిలిపివేశారు. అయితే అప్పటినుండి 8 సంవత్సరాల వరకు కూడా ఇప్పటి ఇప్పటివరకు కూడా చెరువుల అనుసంధాన పనులపై ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించకపోవడం చాలా దారుణమని రైతన్నలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్ధాంతరంగా ఆగిపోయి ఉన్న చెరువుల అనుసంధా పనులు చేపట్టి, జలాశయం నుంచి వృధా అవుతున్న నీరును చెరువులకు మళ్లించి చెరువుల ఆయకట్ట భూముల్లో సాగు చేస్తున్న రైతులను ఆదుకోవాలని పెనుమూరు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ మండల రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## సప్లై ఛానల్ కు గండి-వృధాగా పోతున్న నీరు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా జిల్లాలో కురుస్తున్న వర్షాల తాకిడికి వెదురుకుప్పం మండలం బొమ్మేపల్లి పంచాయతీ రెడ్డి చెరువు సప్లై ఛానల్ కు గండి పడినట్లు స్థానిక రైతులు తెలిపారు. అల్పపీడన కారణంగా కురుస్తున్న వర్షాలతో వెదురుకుప్పం మండలం బొమ్మేపల్లి పంచాయతీలోని రెడ్డి చెరువు నుండి వచ్చే సప్లై ఛానల్ కు గండిపడటంతో నీరు వృధాగా పోతోందని రైతులు తెలిపారు. సప్లై ఛానల్ నుండి నీరు రైతుల మామిడి తోపుల్లోకి నీరు వృధాగా పోవడంతోమామిడి తోపులు ఇసుకమేటలతో నిండిపోయిందని రైతులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఇరిగేషన్ అధికారులు గండిపడిన సప్లై ఛానల్ గుర్తించి శాశ్వత పరిష్కార మార్గాలను చూపించాలని రైతుల కోరుతున్నారు.

## చిత్తూరు సిఎంసి ఆసుపత్రి వారిచే జనరల్ మెడికల్ క్యాంప్



**యాదమరి, మేజర్ న్యూస్:** యాదమరి మండలం జోడి చింతల సుచి కార్యాలయంలో సుచి స్వచ్ఛంద సంస్థ అధినేతలు పాల్ విజయ్ కుమార్ గ్లోరీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం చిత్తూరు సిఎంసి హాస్పిటల్ వారిచే జనరల్ ఉచిత చికిత్స శిబిరం జరిగింది. ఈ సందర్భంగా చిత్తూరు సిఎంసి హాస్పిటల్ వైద్యాధికారులు అన్ని వ్యాధులకు ఉచిత చికిత్స నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 75 మంది హాజరైనారు 20 మందిని సిఎంసి ఆసుపత్రికి రెఫరల్ చేయడం జరిగింది మందులు మాత్రలు రాయితీ ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎంసి ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ చరిల్ లిడియా జాన్ నర్సులు హెలెన్ మెటల్ల హర్ష వర్గీస్ అలీన మనోజ్ సర్లిసిపోర సుచి సిబ్బంది సాంసన్, ఆనంద కుమార్ ధనలక్ష్మి జాన్సన్, వరదరాజులు, జాకబ్ మనీ డి చిన్నయ్య, రోగులు పాల్గొన్నారు.

## 26న మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఈ నెల 26 ఆదివారం కుప్పం మండల పరిధిలోని చెక్కునత్తం గ్రామపంచాయతీ మరియు పరిసర ప్రాంతల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ ప్రియ నర్సింగ్ హెూమ్ అదినేత, డాక్టర్ సుధీర్ కోరారు. కుప్పం మండల పరిధిలోని చెక్కునతం గ్రామంలో శ్రీ ప్రియ నర్సింగ్ హెూమ్ అదినేత డాక్టర్ సుధీర్ అధర్వంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరంను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## యువజనోత్సవాలలో మిమిక్రీ మ్యాజిక్ కళలను చేర్చండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి సెట్విన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజనోత్సవాలలో అన్ని కళలకు ప్రాధాన్యత కల్పిస్తూ మిమిక్రీ, మైము, మ్యాజిక్ వంటి కళలుకు ప్రోత్సహించాలని రాయలసీమ ఓబిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు విజయ్ ఉత్తరాది విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం సెట్విన్ సీఈఓ డాక్టర్ పి.యశ్వంత్ ను విద్యార్థి సంఘం నాయకులకు కలసి సెట్విన్ నిర్వహిస్తున్న యువజనోత్సవాలలో మిమిక్రీ మ్యాజిక్ కళలను చేర్చాలని వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఈవో సీఈఓ మోహన్ కుమార్ గత సంవత్సరం యువతకు చేరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మైము, మిమిక్రీ, మ్యాజిక్ వంటి కళలను అప్పుడు చోటు దక్కలేదని, ఇప్పుడైనా నూతన సీఈఓ మిమిక్రీ అండ్ మ్యాజిక్, మైము కళలను గుర్తించి వాటికి ప్రాధాన్యత ఇచ్చి యువతలో నూతన సృజనాత్మకతను బయటికి తీయాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో చిత్తూరు జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి యాదవ్, చిత్తూరు జిల్లా కార్యదర్శి సునీల్, విద్యార్థి నాయకులు ఉన్నారు.

## చిన్నక్కను ఆదుకున్న ప్రభుత్వ విప్



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ పెద్ద హరిజనవాడలో కాపురం యుండు చిన్నక్క లేట్ లక్ష్మయ్య పూరి గుడిసె పడిపోయిందని ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ తెలియడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే థామస్ తమ వ్యక్తిగత కార్యదర్శి అనిల్ కార్వేటినగరం మండల డిప్యూటీ తాసిల్దార్ సంఘటన స్థలానికి చేరుకుని చరవాణి ద్వారా సమాచారాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో, వెంటనే చిత్తూరు కలెక్టర్‌కి తెలియపరచడం జరిగింది స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం ద్వారా ఆమెకు ఆర్థిక సహాయం చేస్తామని స్థానిక ఎమ్మెల్యే భరోసాని ఇవ్వడం జరిగింది. వీరి వెంట దేశం నాయకులు పాల్గొన్నారు.

## పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను సన్మానించిన జనసేన నాయకులు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ పి ఏ సి చైర్మన్ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ తిరుపతి పద్మావతి నిలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ మరియు జనసైనికులు సన్మానించారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీచ్ టూల్ మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ప్రారంభం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సపోర్టివ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ కార్యక్రమంలో భాగంగా మండలానికి ఇద్దరు చొప్పున 71 మంది ఉపాధ్యాయులకు టీచ్ టూల్ మాస్టర్ ట్రైనర్స్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం జీవకోనలోని విశ్వం హైస్కూల్లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి కేబీఎన్ కుమార్ హాజరై మాట్లాడారు. టీచ్ టూల్ అనేది ప్రపంచ బ్యాంకు అభివృద్ధి చేసిన సమగ్ర తరగతి గది పరిశీలన సాధనంఅని తెలిపారు. ఇది భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బోధనా పద్ధతులను మెరుగుపరచడమే లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ అభ్యాస పరివర్తన (సాల్ట్) లో భాగంగా విద్యా నాణ్యతను పెంపొందించడంపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. టీచ్ టూల్ తరగతి గది పరిశీలన ద్వారా బోధన–అభ్యాస విధానాలను అంచనా వేస్తుందనీ, బోధన నాణ్యతపై గడిపిన సమయాన్ని విశ్లేషిస్తుందన్నారు. ఇందులోని మూడు ప్రధాన సూచికలు తరగతి గది సంస్కృతి, బోధనా విధానం, సామాజిక–భావోద్వేగ అభ్యాసం అని వివరించారు. జిల్లా ఉపాధ్యాయులు ఈ పరిశీలనలో అగ్రస్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శివశంకరయ్య, సెక్టోరల్ అధికారి ఏ.ఎస్.ఓ కేడీ సారథి మాట్లాడుతూ టీచ్ టూల్ ద్వారా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో మొబైల్ యాప్ ద్వారా తరగతి గది పరిశీలనలు సులభంగా నమోదవుతాయని, డేటా విశ్లేషణ సులభతరం అవుతుందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మండలస్థాయిలోని పరిశీల కులకు తగిన అవగాహన పెంపొందించాలని సూచించారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 6,143 మందికి పైగా ఉపాధ్యాయులకు టీచ్ టూల్ పై శిక్షణ ఇవ్వబడిందని తెలిపారు. దీని ముఖ్య లక్ష్యాలు ఉపాధ్యాయ విద్యార్థుల పరస్పర చర్యలను మెరుగుపరచడం, బోధనా పద్ధతులను నాణ్యమైనవిగా మార్చడం, ఆనందదాయకమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం, విద్యార్థుల్లో 21వ శతాబ్దపు నైపుణ్యాలను అభివృద్ధి చేయడంని పేర్కొన్నారు. ఈ పరిశీలనలను ప్రతి పాఠశాలలో నిర్వహించి, ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అలెస్కో చంద్రశేఖర్ నాయుడు, జిసిడిఓ పుష్ప, అసిస్టెంట్ అలెస్కో మీనాక్షి, ఏపిఓ భువనేశ్వరి, జిల్లా మెంటార్ లోకేశ్వరి, జిల్లా కోఆర్డినేటర్ ప్రేమ్ సాగర్, మాస్టర్ ట్రైనర్స్‌గా ప్రధానోపాధ్యాయులు మధుకర్, శ్రీహరి, హిమగిరి పాల్గొన్నారు. ఈ శిక్షణ నిర్వహణకు అన్ని వసతులు విశ్వం విద్యాసంస్థల చైర్మన్ డా. ఎన్. విశ్వనాథ్ రెడ్డి డైరెక్టర్ ఎన్.విశ్వ చందన్ రెడ్డి సమకూర్చారు.

## పలువురు భాజపాలో చేరిక



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** భాజపాలోకి వలసలు ప్రారంభమయ్యాయి. టీడీపి, వైయస్ఆర్సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పలువురు కమలం పార్టీలో చేరుతున్నారు. శుక్రవారం మండలంలోని చిట్ట మూరు, తంబుగారిపాళెం, అరవపాళెం తదితర గ్రామాలకు చెందిన టీడీపి, వైఎస్ఆర్సీపీ నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. భాజపా చిట్ట మూరు మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తుమ్మగుంట భాస్కర్, తోట విజయ్ కుమార్, మొగళ్ళూరు జగదీష్, మారుబోయిన వెంకయ్య, లీలా మసూద్, సూరి, చెంగయ్యలతో పాటుగా పలువురు కార్యకర్తలు బీజేపీలో చేరినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, మండల సీనియర్ నాయకులు ముద్దురెడ్డి వెంకటసుబ్బారెడ్డి,ప్రధాన కార్యదర్శి సుంకర రమణయ్య, అంజూరు అంకయ్య,పేట నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాకాడు - 1 సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ



**వాకాడు మేజర్‌న్యూస్:** వాకాడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం సాయి ప్రసాద్ వాకాడు 1 సచివాలయాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీ ల్లో భాగంగా సచివాలయంలో ఉన్న పలు రికార్డులు పరిశీలించారు, సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో మురుగునీరు నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు ఫాగింగ్ యంత్రాలతో ఫాగింగ్ చేయాలని బ్లీచింగ్ పౌడర్ ను నిల్వ నీటిపై చల్లాలని, గ్రామంలో ఎటువంటి అస్వస్థత గురయ్యే పరిస్థితులు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అదే విధంగా ప్రస్తుతం ఉండేట టువంటి సర్వేలు కౌశలం (వర్క్ ఫ్రొం హొమ్) సర్వే గురించి, సిటిజన్ ఈకేవైసీ,బయోమెట్రిక్ అప్డేషన్ పై జరుగుతున్న సర్వేను సకాలంలో వాటిని పూర్తి చేసి జిల్లా పరిధిలోని మండలాన్ని ప్రథమ స్థానంలో ఉంచాల్సిందిగా పంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక ను ఆదేశించారు. సిబ్బంది ఉద్దేశించి విధుల పట్ల ఎటువంటి అలక్ష్యం వహించకుండా క్రమం తప్పకుండా హాజరు పట్టిక నందు నమోదు చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, వాకాడు సర్పంచ్ బండి వెంకటరత్నమ్మ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ నేత కొండేపాటి గంగా ప్రసాద్ ను కలిసిన వినోద్ కుమార్ రెడ్డి

**కోట, మేజర్‌న్యూస్:** తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత, ప్రముఖ వ్యాపారవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ ను శుక్రవారం చిల్లకూరులోని టీడీపీ నాయకులు, పెంచలకోన నరసింహ స్వామి ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ తానంకి నానాజీ స్వగృహంలో శుక్రవారం కోట మాజీ ఎంపీపీ, తెలుగుదేశంపార్టీ నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.



## నిరుపేద కుటుంబానికి నానాజి సాయం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు గ్రామంలోని మిక్సడ్ కాలనీలో గొంతు క్యాన్సర్ తో అకాల మరణం చెందిన దొబ్బరాయి ముత్యయ్య కుటుం బానికి మట్టి కార్యక్రమాల కోసం మాజీ పెంచలకోన ఆలయ ట్రస్ట్ చైర్మెన్ తానంకి నానాజీ ఆర్థిక సాయం అందచేశారు. ఆ కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ రామ్మూర్తి, రవి బాబు శ్రీనివాసులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నాపై ఎటువంటి కేసులు లేవు ఇదంతా అసత్య ఆరోపణలు

**- సురుటుపల్లి ఆలయ చైర్మన్ పద్మనాభరాజు**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాపై ఎటువంటి కేసులు లేవు,ప్రజలను తప్పుదోవ పట్టించేల ఇదంతా కొందరు సృష్టినని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లి కొండేశ్వరస్వామి ఆలయ చైర్మన్ పద్మనాభరాజు స్పష్టం చేశారు.శు క్రవారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.తాను పదవి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత కొందరు కేసులు ఉన్నట్టు దుష్ప్రచారానికి తెరతీసారన్నారు.కోర్టు ఎక్కడ కూడా ఇందులో భాగమేనన్నారు.అయితే తనపై ఇప్పటివరకు ఎటువంటి కేసులు లేవని ఆయన కొట్టి పారేశారు.పైగా సంబంధం లేని కేసులు వేసి తనపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పిచ్చాటూరు ఎంపీపీగా తన సతీమణి హయాంలో మండలాభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. దీన్ని గుర్తించడం వల్లే ఉత్తమ ఎంపీపీగా తన సతీమణి ఢిల్లీలో అవార్డు కూడా అందుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.పిచ్చాటూరులో గత మూడు దశాబ్దాలుగా టీడీపి పార్టీకి సేవలు చేస్తూ వెన్నంటే ఉండిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయితే ప్రస్తుతం సురుటపల్లి ధర్మకర్తల మండలి నియామకంలో పోటీ తీవ్రంగా ఉన్న మరగదాంబికా వాల్మీకేశ్వరస్వామి( శివన్నకు) సేవలు చేసే భాగ్యం చైర్మన్‌గా నియమితులై తనను వరించడం పూర్వజన్మ సుకృతమన్నారు.ఈ నేపథ్యంలో ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు,స్వామి వారి దర్శనంలో భక్తులకు పెద్దపీట వేయడానికి తొలి ప్రాధాన్యత ఇస్తానన్నారు సాంప్రదాయ బద్ధంగా ఆలయంలో నిర్వహించాల్సిన పూజా కార్యక్రమాలు అన్ని సక్రమంగా నిర్వహిస్తామన్నారు.ఇందుకు ధర్మకర్తల మండల సభ్యులు,ఆలయ సిబ్బంది,భక్తులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు హంసరుద్రయ్య కవిత చంద్రశేఖర్ నెల్సన్ మండేలా,ఆలయ ప్రధానార్చకులు కార్తికేశన్ తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యంపై ఆర్‌డిఓ ఆగ్రహం



**గూడూరు, మేజర్‌న్యూస్:** రెవెన్యూలో ప్రజల సమస్యలపై సిబ్బంది నిర్లక్ష్యంపై ఇన్‌చార్జ్ ఆర్‌డిఓ బానుప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం చిల్లకూరు తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు పేరుకు పోతుండడంపై సిబ్బందిని నిలదీశారు. గూడూరు డివిజన్ మొత్తం మీద ఉన్నన్ని మ్యుటేషన్ సమస్యలు ఒక్క చిల్లకూరు రెవెన్యూలోనే అపరిష్కృతంగా ఉండడంపై ప్రశ్నించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై విఆర్‌ఓలు వద్ద అపరిష్కృతంగా ఉన్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించదగినవైతే ఎందుకు పరిష్కరించడం లేదన్నారు. ఆన్‌లైన్ వచ్చిన అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకుని ప్రజలను కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా చూడాలని లేదంటే ఎందుకు చేయలేక పోయామో అర్జీదారులకు వివరాలు ఇవ్వాలన్నారు. ఇంకా మండలంలో జరుగుతున్న జాతీయ స్థాయి ప్రాధాన్యం ఉన్న పనులకు వెంటనే అడ్డంకులు లేకుండా చూడాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ పూర్ణ, మండల సర్వేయర్ మల్లిఖార్జున్, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**రేణిగుంట, మేజర్‌న్యూస్ :** రేణిగుంట పట్టణంలో గత మూడు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా జలమయ మైన ప్రాంతాలను శుక్రవారం శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పర్యటించారు. అధికారులతో కలిసి వర్షపు నీరు చేరిన ప్రాంతాలను పరిశీలించిన ఆయన,ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసు కోవాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు.ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా,నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని,వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండలం అధికారులు పాల్గొన్నారు.



## భారీ వర్ష ప్రభావిత ప్రాంతాలను ఆదుకోండి

**కేవీబీపురం మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్ప డిన తీవ్రవాయుగుండంతో వారంరోజులుగా కురు స్తున్న వర్షాలతో కురిసిన ఎడతెరిపిలేని వర్షంతో గురుకుల కండ్రిగలోని పుణ్యప రెడ్డి అయ్యక్కం పూరిల్లు పడిపో యింది. మండలంలోని మారుమూల ప్రాంత గ్రామాల్లో, ఎస్టీ కాలనీవాసులు ఇల్లులు పూర్తిగా దెబ్బతి వాపోయాయి. ఇప్పటికీ కూడా మారుమూల ప్రాంతంలో పక్కా గృహాలు లేక మట్టితో కట్టినటువంటి పూరిండ్లతోనే జీవము సాగిస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని ఎవరికైతే గృహాలు లేనివారికి పక్క గృహాలు మంజూరు చేయవల సినదిగా మారుమూల ప్రాంత ప్రజలు కోరుతున్నారు. కొన్ని గ్రామాల్లో పక్కా గృహాలు మంజూరైనప్పటికీ పనుల్లో జాప్యాలు జరగడం వలన లేక అధికారుల చూపు నోచుకోలేక అర్హత ఉన్నా కూడా ఫలితం లేకపోయిందని వారి గోడును తెలుపుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం తమ గోడును పట్టించుకోని మారుమూల గ్రామ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించి పక్కా నివేదికలతో అర్హులకు పక్కా గృహాలను అర్హులకు నిర్ణయించి తమకు పక్కా గృహాలను ఏర్పాటు చేయవలసిందిగా కె.వి బి పురం గ్రామీణ ప్రాంతాల ప్రజల కోరడం జరిగింది.



## కోదండ రామాలయం ఆలయ చైర్మన్‌గా కోట సతీష్ యాదవ్



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తమ్మినపట్నం గ్రామంలోని కోదండరామస్వామి దేవస్థానం ధర్మ కర్తల మండలిని ఎంపిక చేశారు. ఎమ్మె ల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్, మాజీ పెంచలకోన దేవస్థానం చైర్మన్ తానంకి నానాజీ సహకారంతో మండల టీడీపీ అధ్యక్షులు దువ్వూరు రాజ శేఖర్‌రెడ్డి సహకారంతో తమ్మినపట్నం గ్రామంలోని కోదండ రామాలయం ధర్మకర్తల మండలి చైర్మన్‌గా కోట సతీష్ యాదవ్‌ను నియమించారు. కోట్ నియామకంపై మండల బిసి సెల్ అధ్యక్షుడు మేకల కుమార్‌యాదవ్, రాష్ట్ర పశు గణాభవృద్ధి సంస్థ డైరెక్టర్ లీలావతి, ముత్యాలమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు మునిశేఖర్, ఎ.ఎం.సి డైరెక్టర్ జాకీర్ అహ్మద్ పలువురు ఆయనను ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోట సతీష్ యాదవ్ మాట్లాడుతూ కోదండ రామస్వామి దేవస్థాన అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా ఎంపిక చేసిన ఎమ్మెల్యేకి, తానంకి నానాజి, మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.


## కుప్పం పురపాలక సంఘ కార్యాలయము

ఆర్.ఓ.సి నెం. 1258/2022/ఏ1 తేది: 23.10.2025

### రెండవ బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా కుప్పం పురపాలక సంఘమునకు సంబంధించిన 17 మునిసిపల్ షాపు రూములకు అనగా ప్యాలెస్ రోడ్డు నందు ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ షాపు రూమ్.నెంబర్లు **1,2,3,5,11,12** మరియు ఫస్ట్ ఫ్లోర్ షాపు రూమ్ నెంబర్లు **6,7,8,9,10,15,16,17,18** మరియు రాధాకృష్ణా రోడ్డు నందు గల షాపు నెం. 10,11లను 3సం॥లు అనగా 01.11.2025 నుండి 31.10.2028 వరకు నెలవారి అద్దె చెల్లించుటకు పురపాలక చట్టం 1965 మేరకు కుప్పం పురపాలక సంఘము కౌన్సిల్ తీర్మానము నెం.37 తేది: 29.09.2025 లోబడి కుప్పం పురపాలక సంఘ కార్యాలయము నందు తేది: 29.10.2025 సమయం ఉదయం 11.30 గంటలకు కమిషనర్ గారి ఛాంబర్ నందు సదరు రూములకు బహిరంగ వేలము నిర్వహించబడును. ఈ క్రింద చూపిన విధముగా మీరు చెల్లించవలసిన ధరావత్తు మరియు ఇతర వివరాలు వున్నవి.

| వ. నెం. | మునిసిపల్‌షాపు రూముల వివరములు | ఒక్కొక్క షాపు రూముకు చెల్లించవలసిన ధరావత్తు రూ.లలో డి.డి.లు | ఒక్కొక్క షాపు రూముకు సమర్పించవలసిన సాల్వెన్సీ ధృవపత్రము (రూ.లలో) | రిజర్వేషన్ |
|---|---|---|---|---|
| ప్యాలెస్ రోడ్డు నందు ఉన్న మునిసిపల్ షాపు రూములు | | | | |
| 1. | షాపు రూము నెం.1 | | | SHG-1 |
| 2. | షాపు రూము నెం.2 | | | SC(W)-1 |
| 3. | షాపు రూము నెం.3 | | | General |
| 4. | షాపు రూము నెం.5 | | | General |
| 5. | షాపు రూము నెం.6 | | | PHC-1 |
| 6. | షాపు రూము నెం.7 | 1,00,000/- | 1,00,000/- | SC(G) -1 |
| 7. | షాపు రూము నెం.8 | | | General |
| 8. | షాపు రూము నెం.9 | | | ST(W)-1 |
| 9. | షాపు రూము నెం.10 | | | General |
| 10. | షాపు రూము నెం.11 | | | General |
| 11. | షాపు రూము నెం.12 | | | Ex Service men |
| 12. | షాపు రూము నెం.15 | | | General |
| 13. | షాపు రూము నెం.16 | | | General |
| 14. | షాపు రూము నెం.17 | | | General |
| 15. | షాపు రూము నెం.18 | | | General |
| రాధాకృష్ణా రోడ్డు నందు ఉన్న మునిసిపల్ షాపు రూములు | | | | |
| 16. | షాపు రూము నెం.10 | 1,00,000/- | 1,00,000/- | General |
| 17. | షాపు రూము నెం.11 | 1,00,000/- | 1,00,000/- | General |

పై చూపబడిన ఒక్కొక్క షాపురూముకు ధరావత్తు రూ.1,00,000/- డీడీ రూపములో కమిషనర్ కమిషనర్, కుప్పం పురపాలక సంఘం వారి పేరిట మరియు సాల్వెన్సీ ధృవపత్రముతో పాటు రెండు ఫోటోలు, ఆధార్ జిరాక్స్ కాపీలతో తేది: 28.10.2025న సాయంత్రం 5.00 గంటల లోపల కార్యాలయమునకు సమర్పించవలెను. ముందుగా డిపాజిట్ సమర్పించిన వారే బహిరంగ వేలము నందు పాల్గొనుటకు అర్హులు మరియు బహిరంగ వేలము నిర్వహించుటకు లేదా ఏదేని అనివార్య కారణముల వలన వాయిదా వేయవలసిన అవసరమున్నచో తదుపరి వేలము నిర్వహించుటకు కమిషనర్ గారికి అధికారము గలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళలందు R1 గారిని సంప్రదించి వివరములు తెలుసుకోవలయును.

**కమిషనర్, కుప్పం పురపాలక సంఘము**

# రానున్న ఐదు రోజుల్లో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**వర్షాల కారణంగా మత్స్యకారులు రాబోయే మూడు రోజులపాటు సముద్రంలోకి వెళ్లరాదు**

**ప్రజలు ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు గమనించినా తిరుపతి కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్: 0877-2236007ను సంప్రదించండి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణసంస్థ తాజా వాతావరణ నివేదిక ప్రకారం, బంగాళాఖాతంలోని ఆగ్నేయ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 24 గంటల్లో మరింత బలపడి స్పష్టమైన అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రానున్న ఐదు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా దక్షిణ తీర ఆంధ్రప్రదేశ్ రాయలసీమ జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్షాల ప్రభావం తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, వైఎస్సార్‌కడప, నంద్యాల, కర్నూలు, గుంటూరు, బాపట్ల, కొణసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. వర్షాల సమయంలో నీట మునిగిన ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు చెరువులు, జలాశయాల వద్ద ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రానున్న అక్టోబర్ 27 నుండి 29 వరకు కొన్నిచోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు అత్యవసరమైనపుడు తప్ప బయటకు వెళ్లవద్దని, వర్షాల సమయంలో పిల్లలను నీటి ప్రవాహాల దగ్గర ఆడనివ్వరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే సముద్ర తీర ప్రాంతాల్లో గాలి వేగం గంటకు 35-45 కిలోమీటర్ల వరకు, గాలివానల సమయంలో 55 కిలోమీటర్ల వరకు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కారణంగా మత్స్యకారులు రాబోయే మూడు రోజుల పాటు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. వర్షాల ప్రభావంతో రోడ్లు, విద్యుత్, తాగునీటి సరఫరా రవాణా వ్యవస్థల్లో అంతరాయాలు కలగవచ్చని, అందుకు గాను అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని, 24/7 అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ప్రమాద పరిస్థితులు గమనించినా తిరుపతి కలెక్టరేట్ కంట్రోల్‌రూం ఫోన్ నంబర్ 0877-2236007ను సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా ప్రజలందరూ వర్షాలసమయంలో అప్రమత్తంగా ఉండాలని, అవసర మైతే తమ ప్రాంత అధికారులను సంప్రదించాలనీ, అవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలు మానుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విపత్తు సమయంలో తగిన విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్రమత్తత చర్యలలో ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రజల రక్షణ, ఆహారం, నీరు, ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని, ఈ నియమాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనితో పాటు రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# అరణియార్ గేట్లు ఎత్తే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నా

**స్పిల్ వే గేట్లకు, గంగమ్మ తల్లికి ఎమ్మెల్యే ఆదిమూలం పూజలు**

**అరణియార్ రెండు గేట్లు పైకెత్తి అధిక నీరు విడుదల**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** గత ఏడేళ్లుగా అరణియార్ పూర్తిస్థాయిలో నుండి అధిక వరద నీటిని గేట్ల ద్వారా విడుదల చేసే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భావోద్వేగంతో అన్నారు. భారీ వర్షాలకు ప్రాజెక్టు నీటి మట్టం 28.5 అడుగులకు చేరుకోవడం, జలాశయంపై నుండి సుమారు 600 క్యూసెక్కుల వరద నీరు వస్తున్న నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గేట్లు వద్దకు చేరుకున్నారు. అరణియార్ అధునాతన స్పిల్ వేగేట్లకు, గంగాదేవికి ఎమ్మెల్యే ఆదిమూలం వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రెండు గేట్లు పైకెత్తి అధిక నీరు విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడేళ్ల పాటు ప్రతి సంవత్సరం వర్షాలు సంవృద్ధిగా కురవడం, ప్రతి ఏటా అన్నీ చెరువులతో పాటు పెద్ద ప్రాజెక్టులైనా ఆరణియార్, కాలంగి పూర్తిస్థాయిలో నిండి గేట్లు ఎత్తడం సంతోషంగా ఉందన్నారు. ఈ జలాశయాన్ని వినియోగించుకొని అన్నదాతలు, మత్స్య కార్మికులు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, ఆరణియార్ ఆయకట్ట చైర్మన్ రవి రెడ్డి,ఇరిగేషన్ డిఈ శ్రీనివాసులు, ఏఈఈ ధరణి కుమార్, ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, ఎంఈఓలు హేమమాలిని, యుగంధర్ రాజు, విద్యుత్‌శాఖ ఏఈ సుబ్రమణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు, వాసు రెడ్డి, భక్తా రెడ్డీ, సుమాంజలి, వెంకటరత్నం నాయుడు, నాగలాపురం మండలం నాయకులు రాజమాణిక్యం, మురళి, ఎస్.ఎం.సురేష్ పాల్గొన్నారు.

# గాంధీపురం పంచాయతీలో రూ.18లక్షలతో డ్రైనేజ్ పనులు

**ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే నాని**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీలో గత పది సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తుమ్మలగుంట, ఉప్పరపల్లి వచ్చే డ్రైనేజ్ ను గతంలో గాంధీపురం పంచాయతీలో కలిపిన గత పాలకులు.గతంలో పలు దఫాలు అధికారులకు, నాయకులకు గాంధీపురం పంచాయతీలో డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని ఎన్ని అర్జీలు పెట్టిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఎలక్షన్ సమయంలో గాంధీపురం పంచాయతీలో పర్యటించిన ఎమ్మెల్యే పులివర్తి నానికి పంచాయతీలోని డ్రైనేజ్ సమస్యను వివరించిన స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. గెలిచిన 2 సంవత్సరాల లోపు గాంధీపురంలో డ్రైనేజ్ సమస్యలు పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఇచ్చిన మాట ప్రకారం గాంధీ పురం పంచాయతీలో శాశ్వత డ్రైనేజ్ సమస్యను పరిష్కరించడానికి దాదాపుగా 18 లక్షల రూపాయలతో పనులు శుక్రవారం చేపట్టడం జరిగింది. దీంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ముగిసిన అంతర్జాతీయ సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆరోగ్య సంరక్షణలో బహుళ విభాగ పరిశోధనపై రెండు రోజులు పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సు శుక్రవారం మహిళా వర్సిటీ ముగిసింది. ప్రారంభ సెషన్‌కు విశిష్ట అతిథులు మహిళా వర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ హాజరై ఆరోగ్య సంరక్షణ రంగంలో తాజా ఆవిష్కరణలు, సవాళ్లు, పరిశోధన ధోరణులను చర్చించడానికి వివిధ విభాగాలకు చెందిన నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలు ఆరోగ్య సంరక్షణ నిపుణులను ఒకచోట చేర్చడం ఈ సదస్సు లక్ష్యమన్నారు. ఈ సెషన్‌లు ప్రజారోగ్యం, నర్సింగ్, వైద్య శాస్త్రాలు, ఫార్మసీ, ఫిజియోథెరపీ, అనుబంధ ఆరోగ్య విభాగాలు, సామాజిక శాస్త్రాలు, శాస్త్రాలు అండ్ సాంకేతికతతో సహా విస్తృత శ్రేణి అంశాలను కవర్ చేశాయి. శాస్త్రీయ సెషన్‌లో అనేక పరిశోధనా పత్రాలను సమర్పించారు. జ్ఞానాన్ని పంచుకోవడానికి, ఆలోచనలను మార్పిడి పరిశోధన సహకారాలకు ఈ సదస్సు వేదిక అయిందన్నారు. అనంతరం దీనికి సంబంధించి పీఎం ఉష మేరు ద్వారా ముంబై మహిళా వర్సిటీ, పద్మావతి మహిళా వర్సిటీ అవగాహన ఒప్పందం చేసుకున్నారు.



# పేట రైల్వేస్టేషన్లో ఎక్కడ చెత్త అక్కడే...
# ఛీఛీ అంటున్న ప్రయాణికులు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రెల్వే స్టేషన్‌ను ఇటీవల కొత్త హంగులతో కోట్లు రూపాయలు ఖర్చు చేసి నిర్మించారు. అంతే కాకుండా ప్రయాణ కుల సౌకర్యం కొరకు ప్లాట్ ఫాంను కూడ నిర్మించారు. కాని అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్న సందంగా సూళ్లూరు పేట రైల్వే స్టేషన్ 2.3. ప్లాట్ ఫాం మీద ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉండంతో ప్రయాణికులు ఛీఛీ అంటూ చీద్రించుకొంటున్నారు. ప్రయాణికుల కోసం సకల సౌకర్యాలతో నిర్మించిన రైల్వే స్టేషన్‌కి వచ్చే ప్రయాణికులు కోసం నిర్మించిన బాత్రూమ్స్ అద్వానంగా ఉన్నాయి. వీటిని గూర్చి పట్టించుకునే నాథుడే లేకపోవడం విశేషం దీంతో రైలు బండి కోసం ఎదురు చూస్తూ అవసరానికి బాత్రూంకి పోవాలంటే వాటికి వేసిన తాళాలు కనబడడంతో వారు అటు ఇటు చూసి ప్లాట్ ఫామ్ నుంచే వారి పని కానిస్తున్నారు. ఇక పోతే ఇంత అదునీకరణతో నిర్మించిన రైల్వే స్టేషన్‌కు సంబందించిన స్వీపర్లు కొరత మాత్రం స్పష్టంగా కనిపిస్తుంది. ఉన్న అరకొర స్వీపర్లు ప్లాట్‌ఫాం1లో క్లీన్ చేసుకొంటూ ఉండి పోతున్నారు. ఇకనైనా సంబందిత రైల్వే అధికారులు చొరవ తీసుకొని ప్లాట్ ఫామ్ 2.3.పై దృష్టి సారించి క్లీన్ చేపించాలని రైల్వే ప్రయాణికులు కోరుతున్నారు.



# పౌల్ట్రీ రంగం రైతులకు అధికారులు అవగాహన కల్పించాలి

**రైతుల శ్రమను గుర్తించి, పౌల్ట్రీ పరిశ్రమలు ధరలను నిర్ణయించాలి**

**రైతులకు మేలు చేసే పరిశ్రమలకు ప్రభుత్వం అండగా ఉంటుంది**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రైతుల శ్రమను గుర్తించి పౌల్ట్రీ పరిశ్రమలు ధరలను అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంల సమావేశం మందిరంలో, జిల్లాలోని పౌల్ట్రీ రంగం రైతులతో, పౌల్ట్రీ రంగం కంపెనీ ప్రతినిధులతో జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జేడీ ఉమామహేశ్వరి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పౌల్ట్రీరంగం రైతుల శ్రమను దృష్టిలో ఉంచుకుని ధరలను అందించాలన్నారు. పౌల్ట్రీ రంగం ద్వారా బాయిలర్ కోళ్ల ఇచ్చే దాన, మందులు, ఇతర సౌకర్యాలు ఎలా అందుతున్నాయో పశుసంవర్ధక శాఖ అధికారులు ఆధ్వర్యంలో టీములుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పర్య టించి పౌల్ట్రీ రంగం రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని ఆదేశించారు. పాడి రైతులకు మేలు కలిగేలా ఇతర రాష్ట్రాల నుండి అమూల్, శ్రీజ, మదర్‌డైయిరీ లాంటి డైయిరీ పరిశ్రమలు జిల్లాలో ఏర్పాటు అయ్యాయని, వీటి ద్వారా పోటీ మరింత పెరిగిందన్నారు. కొద్దిపాటి ఉత్పత్తితో ప్రారంభించిన అమూల్ డైయిరీ నేడు 1.2లక్షల లీటర్ల వరకు పాలను సేకరిస్తున్నదన్నారు. పాల సేకరణలో పోటీ పెరగడంతో రైతులకు ప్రోత్సాహక ధరలనుఅందిస్తున్నారన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న డైయిరీలు కూడా పోటీలను తట్టుకుని నిలవాలంటే రైతులకు ప్రోత్సాహకంగా ధరలను అందించాలన్నారు. ధరల విషయంలో ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకోదని, మెరుగైన ధరలు చెల్లించే పరిశ్రమలకు ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్నారు. గతంలో మామిడి రైతులకు అండగా నిలిచిన మామిడిగుజ్జు పరిశ్రమలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడిన పరిశ్రమలు, పౌల్ట్రీ రైతులకు అండగా నిలిస్తే త్వరగా వృద్ధిలోకి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పశుసంవర్ధకశాఖ అధికారులు డాక్టర్ ఎండి అబ్దుల్ ఆసిఫ్, డాక్టర్ విజయ మోహన్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఆసిఫ్, జిల్లాలోని పౌల్ట్రీ హచ్చరీస్ అయిన ప్రీమిమియం, స్నేహ, బజాజీ, ఎస్.ఆర్, ఇతర పౌల్ట్రీ హచ్చరీస్ తరపున వారి ప్రతినిధులు, యాదమర్రి, బంగారుపాళ్యం, పలమనేరు, చిత్తూరు, ఐరాల, పూతలపట్టు మండలాలకు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# మేయర్ అనురాధ దంపతుల హత్య కేసులో దోషులను వెల్లడించిన న్యాయస్థానం

**18 మందిని నిర్దోషులుగా విడుదల చేసిన కోర్టు**

**వారి బెయిల్ బాండ్లను ఆరు నెలలు భద్రంగా ఉంచుకోవాలని మరో ఆదేశం**





**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్ కటారి అనురాధ దంపతుల హత్య కేసులో ఎట్టకేలకు న్యాయస్థానం ఐదు మందిని దోషులుగా నిర్ధారించింది. అలాగే ఈ కేసులో సంబంధం ఉన్న మరో 18 మందిని నిర్దోషులుగా ప్రకటించడం జరిగింది. ఈ మేరకు జిల్లా 9వ అదనపు మెజిస్ట్రేట్ శ్రీనివాసరావు దోషులను నిర్ధారించి వారిని అదుపులోకి తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. మేయర్ కటారి అనురాధ దంపతుల హత్య కేసులో మొత్తం 23 మందిపై పోలీసులు చార్జిషీటులో పేర్కొనగా అందులో ఏ వన్ నుండి ఏ ఫై వరకు ఉన్న వారిని దోషులుగా నిర్ధారించి ఏ సిక్స్ నుండి ఏ 23 వరకు ఉన్న వారిని నిర్దోషులుగా ప్రకటించింది. అలాగే వారి బెయిల్ బాండ్లను మరో ఆరు నెలల పాటు భద్రంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసింది. సుమారు పది సంవత్సరాల పాటు కొనసాగిన మేయర్ కటారి అనురాధ దంపతుల హత్య కేసు చివరకు గురువారం దోషులను న్యాయస్థానం నిర్ధారించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్వ ఫలాలు ఇలా ఉన్నాయి. 2015 నవంబర్ 17వ తేదీ అప్పటి మేయర్ కటారి అనురాధ ఆమె భర్త తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కటారి మోహన్ కొంతమంది టిడిపి నాయకులు చిత్తూరు నగరపాలకసంస్థ మేయర్ చాంబర్‌లో ఉన్న సమయంలో ఏ వన్ చంద్రశేఖర్ అలియాస్ చింటూ, ఏ టు వెంకటాచలపతి అలియాస్ వెంకటేష్, జైప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్‌లు తుపాకులు మరణ ఆయుధాలతో లోపలికి ప్రవేశించి మేయర్ కటారి అనురాధను తుపాకితో కాల్చడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందగా ఆమె భర్త కటారి మోహన్ను కత్తులతో నరికి హత్య చేశారు. ఈ మేరకు అప్పట్లో సంచలనం సృష్టించిన ఈ కేసులో చిత్తూరు వన్ టౌన్ పోలీసులు మేయర్ కటారి అనురాధ దంపతుల హత్య కేసులో పైబడు మందితో పాటు మరో 18 మందిని ఈ హత్యలో భాగస్వామ్యులుగా ఉన్నట్లు 2016 ఫిబ్రవరి 18వ తేదీన చార్జి సీటు దాఖలు చేశారు. వీరిలో ఏ 1 నుండి 5వరకు ప్రత్యక్షంగా హత్యలో పాల్గొన్నట్లు మిగిలిన వారు హత్యకు వివిధ ప్రాంతాలలో వివిధ రాష్ట్రాల్లో పన్నాగం పండినట్లు పోలీసులు చార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు విచారణ చేపట్టిన కోర్ట్ ఏ వన్ నుండి ఏ ఫైవ్ వరకు ఉన్న ఎస్.చంద్రశేఖర్ అలియాస్ చింటూ వెంకటాచలం అలియాస్ వెంకటేష్ జయప్రకాశ్ రెడ్డి మంజునాథ్ వెంకటేష్‌లను దోషులుగా నిర్ధారించడం ఈ మేరకు వారికి ఈ నెల 27వ తేదీ సెక్షను ఖరారు చేయనున్నట్లు తీర్పును వెలువరించింది. ప్రధానంగా ఈ హత్యకు మూల కారణం వరసకు కటారి మోహన్‌కు ఏ వన్ చంద్రశేఖర్ అలియాస్ చింటూ మేనల్లుడు కావడం అలాగే వీరికి ఆస్తుల తగాదాలు ఉన్నట్లు కూడా ఉండడం చివరకు వారు హత్యకు గురయ్యారు.

# శ్రీసిటీలో నిట్టన్ ఇండియా అదనపు ఉత్పత్తి కేంద్రం ప్రారంభం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** శ్రీసిటీలోని జపాన్‌కు చెందిన నిట్టన్ వాల్వ్ కంపెనీ లిమిటెడ్ అనుబంధ సంస్థ నిట్టన్ ఇండియా టెక్ పరిశ్రమ అదనపు ఉత్పత్తి కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. హ్యుందాయ్, హోండా, టయోటా, అశోక్ లేలాండ్, రాయల్ ఎన్ఫీల్డ్, యమహా వంటి ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలకు వాల్వ్‌లు సరఫరా చేస్తున్న నిట్టన్ ఇండియా, ఈ విస్తరణతో వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 12 మిలియన్ నుండి 24 మిలియన్ ఇంజిన్ వాల్వ్‌లకు పెంచింది. నిట్టన్ ఇండియా టెక్ మేనేజింగ్ డైరెక్టర్ యంగ్‌కో మాట్లాడుతూ, నిట్టన్ కంపెనీలో 2018 అక్టోబర్‌లో ప్రారంభమైన తన ప్రయాణాన్ని, లక్ష్యాన్ని గుర్తు చేసుకుంటూ, సంస్థ అభివృద్ధిలో ఇదొక మైలురాయి అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత విస్తరించే దిశగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సుందర్ మాట్లాడుతూ, నిట్టన్ బృందానికి అభినందనలు తెలిపారు. నిట్టన్ నాణ్యమైన ఉత్పత్తులు తమ సంస్థ హ్యుందాయ్ విజయంలో నూ కీలక భాగస్వామిగా మారిందని కితాబిచ్చారు. ఈ విస్తరణ భారతదేశంలో తమ సంస్థ ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుందని జపాన్ నిట్టన్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ లీ తై హ్వాన్ పేర్కొన్నారు. తమ బృందం కృషి, మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్‌కు ఇది నిదర్శనం అన్నారు. నిట్టన్ టీమ్‌ను అభినందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా.రవీంద్ర సన్నారెడ్డి 2014లో శ్రీసిటీలో ఏర్పాటైన నిట్టన్ కంపెనీ, నాణ్యత ప్రమాణాలకు పెద్ద పీట వేస్తూ బలమైన ముద్రను చాటుకుందని తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విస్తరణ ప్రపంచ స్థాయిలో కంపెనీ ప్రతిష్ఠను మరింత పెంచుతుందన్నారు.



## మంత్రికి ఘనస్వాగతం పలికిన
# జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు రేణిగుంట విమానాశ్రయం లో శుక్రవారం జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి ఘన స్వాగతం పలికారు. ఆయనతో పాటు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మధుబాబు, రుయా ఆస్పత్రి అభివృద్ధి మండలి చైర్మన్ బండ్ల లక్ష్మీపతి రాయల్, రుయా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మునుస్వామి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం పద్మావతి అతిథి గృహంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలతో మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశమయ్యారు.



# అల్లైడ్ హెల్త్ సైన్సెస్‌కు కృత్రిమ మేధస్సు జోడింపుతో ఉత్తమ ఫలితాలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** అల్లైడ్ హెల్త్ సైన్సెస్ రంగానికి కృత్రిమ మేధస్సు జోడింపుతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని మోహన్ బాబు విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య నాగరాజు రామారావు అన్నారు. చంద్రగిరి మండలం రంగంపేట సమీపంలోని మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో శుక్రవారం అల్లైడ్ హెల్త్ సైన్సెస్ అంతర్జాతీయ సదస్సు 2025 నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు వైద్యసేవల రూపాన్ని వేగంగా మార్చుతుందన్నారు. ఆరోగ్య సమాచారం. పరిపాలనా రంగాల్లో కూడా ఏఐ ప్రాముఖ్యత వహిస్తోంది. ప్రిడిక్టివ్ అనలిటిక్స్ ద్వారా ఆరోగ్య ధోరణులను అంచనా వేసి, వనరుల వినియోగాన్ని మెరుగుపరచవచ్చునన్నారు. గల్ఫ్ మెడికల్ యూనివర్సిటీ, అజ్మాన్, యుఏఇకి చెందిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ కన్నకుర్తి మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతిక యుగంలో కృత్రిమ మేధ పాత్ర ఎంతో కీలకంగా మారుతున్నట్లు చెప్పారు. వర్జీనియా కామన్‌వెల్త్ యూనివర్సిటీ, రిచ్ మండ్, వర్జీనియా, యుఎస్‌ఏ నుంచి వచ్చిన డాక్టర్ ప్రవీణ్ భూపతి మాట్లాడుతూ వైద్య చిత్రాల విశ్లేషణలో, కృత్రిమ మేధస్సు ఆధారిత సాఫ్ట్‌వేర్‌లు ఎక్స్-రేలు, సీటీ స్కాన్లు, ఎంఆర్ఐ చిత్రాలలోని అసాధారణతలను గుర్తించి రేడియాలజిస్టులకు సహాయపడతాయని వివరించారు. ట్యూమర్లు, ఫ్రాక్చర్లు వంటి సమస్యలను ముందుగానే గుర్తించడంద్వారా త్వరిత నిర్ధారణ సాధ్యమవుతుంది. తమిళనాడులోని సవీయా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ప్రతాప్ సుగంధిరబాబు మాట్లాడుతూ పునరావాస రంగాల్లో, సెన్సార్లు, రోబోటిక్ పరికరాలు, మోషన్ ట్రాకింగ్ టెక్నాలజీల సహాయంతో ఏఐ రోగుల పునరుద్ధరణను విశ్లేషించి వ్యక్తిగత థెరపీ ప్రణాళికలను రూపొందిస్తుందన్నారు. జిప్మర్ క్యాంపస్, పుదుచ్చేరి, ఇండియా డాక్టర్ జె.మోహన కృష్ణన్, ఎంపిటి మాట్లాడుతూ ఫిజియో థెరపిస్టులు, ఆక్యుపేషనల్ థెరపిస్టులు రోగుల పురోగతిని ఆధారంగా చికిత్సలను సవరించగలరని చెప్పారు. యంబియు రిజిస్ట్రార్ డాక్టర్ సారథి మాట్లాడుతూ వర్చువల్ అసిస్టెంట్లు, చాట్‌బాట్‌లు రోగులకు అపాయింట్ మెంట్‌లు, ఫాలో-అప్‌లు, ఆరోగ్య అవగాహనలో సహాయం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ బాబు విశ్వవిద్యాలయం డీన్ జగదీషన్ అలగేసన్, హెచ్ఓడి మనాస్ చక్రవర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో ఆవిరైన రైతు ఆశలు

**బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు మొర**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రైతాంగం భూతల్లి నమ్ముకుని లక్షలు పెట్టుబడి పెడితే.. మరల వారి చేతికి రెండింతలుగా అందిస్తుంది అనే ఆశాభావంతో ఉంటారు. మరొక ఆలోచన లేకుండా లక్షల రూపాయలు అప్పు తీసుకొచ్చి పొలానికి పెట్టుబడులు పెట్టి రేయింబవళ్లు తేడా లేకుండా పొలంలో చిగురిస్తున్న మొలకలను, పెరుగుతున్న పైరును చూసి రైతులు ఆనందిస్తారు. ఈ ఏడాది భూతల్లి మంచి దిగుబడిని ఇస్తుందని, తమను ఆనందంలో నింపుతుందని రైతులు ఆశతో ఉన్నారు. అయితే తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు వల్ల రైతు కుదేలయ్యాడు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల మండలంలోని వరి సాగు రైతులు తీవ్ర నష్టాన్ని పాలయ్యామని వాపోతున్నారు. మండలంలో సుమారుగా 1,352 హెక్టర్ల వరకు వివిధ రకాల పంటలు సాగుతున్నాయని అధికారులు తెలిపారు. వీటిలో వరి సాగు201 హెక్టార్ వరకు సాగు చేస్తున్నారు. అలాగే మండలంలో 324 హెక్టార్ల వరకు వేరుశనగ పంట సాగు అయిందని తెలిపారు. అయితే బుధవారం, గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాల వల్ల మండలంలోని కామ చిన్నయ్య పల్లి, పులికల్లు, స్వామి రెడ్డి పల్లి, పెనుమూరు, చార్వాగానిపల్లి, కలికిరి, నంజరపల్లి, సిఆర్.కండ్రిగ, రామకృష్ణాపురం, తదితర గ్రామాలలో వరి సాగు కోత దశలో ఉన్న పంట నేల కురగడంతో రైతు తీవ్ర నష్టానికి పాలయ్యాడు. కళ్ళ ముందు చేతికొచ్చిన పంట చేజారిపోవడంతో, పెట్టుబడుల కోసం చేసిన అప్పులను ఎలా తీర్చాలో తెలియక తీవ్ర ఆందోళన గురవుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తుఫాను ప్రభావము వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి పంట నష్ట పరిహారాన్ని చెల్లించాలని గ్రామ రైతులు, ప్రజలు కోరుతున్నారు.







## మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ఘన స్వాగతం స్వాగతం పలికిన మురళి రాయల్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం విజయవాడ నుండి రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న జనసేన పార్టీ పిఏసి చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆయనకు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ (లేపాక్షి) చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ స్వాగతం పలికారు. వీరితో పాటు శ్రీ కాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మురళి రాయల్ కందుకూరి మంత్రికి పుష్పగుచ్ఛం అందించి దుశాలువాతో స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుపతి పద్మావతి అతిథి గృహానికి బయలుదేరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒడిశా కార్మికుడికి గాయాలు

**తడ, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో శ్రీ సిటీలో పనిచేసే ఒడిస్సా కు చెందిన కార్మికుడికి తీవ్ర గాయాలు అయ్యాయి ప్రతిభ కుమార్ ఓ పరిశ్రమలో పనిచేస్తున్నారు అక్కడనుండి వంట సరుకులు కొనుక్కోవడం కోసం తడకు ద్విచక్ర వాహనంలో వచ్చి తిరిగి వెళుతుండగా శ్రీ సిటీ జీరో పాయింట్ వద్ద శ్రీ సిటీ నుండి పేపర్ లోడ్ తో వెళుతున్న లారీ ఆగింది వెనుకనే వస్తున్న ప్రతిభ కుమార్ అదుపుతప్పి లారీ ను ఢీకొన్నాడు అతనికి తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స కోసం శ్రీ సిటీ ఆస్పత్రికి తరలించారు మెరుగైన వైద్యసికిత్స కోసం చెన్నై తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాళ్ళంగి నదిలో గల్లంతైన యువకుడు మృత దేహం లభ్యం



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కమ్మ కండ్రిగ గ్రామ సమీపంలో ఉన్న కాలంగి నదిలో గురువారం చేపల వేటకు వెళ్లి గల్లంతైన వ్యక్తి శుక్రవారం మృతి మృతి చెందాడు పోలీసుల వివరాలు మేరకు పోలిరెడ్డి పాలెం గిరిజన కాలనీ కి చెందిన మేకల పోలయ్య (36) కాళ్ళంగి నదిపై నిర్మించిన చెక్ డ్యామ్ వద్ద చేపలు పట్టేందుకు వల విసిరి వేయడంతో అదుపుతప్పి నీటి ప్రవాహంలో పడి గల్లంతయ్యాడని గల్లంతయిన వ్యక్తిని ఎన్ డి ఆర్ ఎఫ్ గజ ఈతగాళ్లతో గాలించినప్పటికీ ఆచూకీ దొరకలేదని శుక్రవారం మరలా నదిలో గాలింపు చర్యలు చేపట్టగా శవమై తేలుతుండగా ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకొచ్చి శవ పంచనామా నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసులకు తరలించి అనంతరం బంధువులకు అప్పగించారు. దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి ఈ ఘటనపై దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్ చేసినట్లు వెల్లడించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పుత్తూరు మండలం చిన్న రాజు కుప్పం అరుంధతి వారికి చెందిన భాస్కర్ కుమారుడు ఉదయ్ కుమార్ గురువారం మధ్యాహ్నం ఇంటి వద్ద నుంచి టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనం వెళ్తుండగా రాత్రి కురిసిన భారీ వర్షాలకు అమ్మపల్లి క్రాస్ రోడ్ వద్ద సుమారు రాత్రి 11:15 నిమిషాలకు అదుపుతప్పి రోడ్డుపై పడడంతో రోడ్డుపై వెళుతున్న వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందడంతో, సమాచార మేరకు అమ్మపల్లి క్రాస్ రోడ్ వద్దకు వెళ్లగా అప్పటికే మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్ చేసినట్లు ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్ తెలిపారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మ కర్తలి సభ్యురాలుగా ప్రమాణ స్వీకారం చేసిన కోలా విశాలాక్షి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తలి మండలి సభ్యులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సతీమణి కోలా విశాలాక్షి శ్రీ గురు దక్షిణామూర్తి స్వామీ సన్నిధిలో ఆలయం కార్యనిర్వాహాధికారి టి బాపిరెడ్డి సమక్షంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కోలా విశాలాక్షి మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ దేవి సమేత వాయు లింగేశ్వర స్వామి సేవ చేసే అవకాశం లభించినందుకు చాలా సంతోషంగా ఉందని, అదే విధంగా ఆలయం అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి నూకల మధుకర్, శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా నా తోటి పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత కోల ఆనంద్, భారతీయ జనతా పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.





# సమన్వయంతోనే సమగ్ర ఆరోగ్యం సాధ్యం : విసి ఉమ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నేటి ప్రపంచంలో ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ఈ మార్పులను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే వైద్య, నర్సింగ్, బయోటెక్నాలజీ, సైకాలజీ, సోషియోలాజివ్ వంటి విభిన్న రంగాల సమన్వయంతోనే సమగ్ర ఆరోగ్యం సాధ్యమని మహిళా వర్సిటీ విసి ప్రొఫెసర్ ఉమ తెలిపారు. మల్టీడిసిప్లినరీ రీసెర్చ్ ఇన్ హెల్త్ కేర్ అంశంపైన రెండు రోజులు పాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమ హాజరై మాట్లాడారు. ఈ అంతర్జాతీయ సదస్సు బహుశాఖ పరిశోధనకు వేదికగా నిలుస్తోందని, విద్యార్థులు, పరిశోధకులు, వైద్యులు, నిపుణులు తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా సమాజానికి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములవుతున్నారన్నారు. సదస్సులో పబ్లిక్ హెల్త్, నర్సింగ్, మెడికల్ సైన్సెస్, ఫార్మసీ, ఫిజియోథెరపీ, అలైడ్ హెల్త్ డిసిప్లిన్స్, సామాజిక శాస్త్రాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి విభిన్న శాఖల నుంచి పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పీఎం ఉష-మేరు ప్రాజెక్టు కింద ముంబై ఎస్.ఎన్.డి.టి. మహిళా యూనివర్సిటీ పరస్పర సహకార అవగాహన ఒప్పందం చేసుకున్నారు. దీని ద్వారా రెండు విశ్వవిద్యాలయాల మధ్య పరిశోధన, అధ్యాపన, శిక్షణ, విద్యార్థి–బోధక మార్పిడి వంటి అనేక రంగాలలో పరస్పర సహకారాన్ని విస్తరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెమినార్ డైరెక్టర్, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.గంగ భవాని, రిజిస్ట్రార్ ప్రొ.రజని, ఎస్ ఎన్ డి.టి, రిజిస్ట్రార్ విలాస్ దత్తునంద వడేకర్, థాయిలాండ్ పి ఎస్ యూ యూనివర్సిటీ నర్సింగ్ డీన్ డా.నానత్యా పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సీఐ సురేష్ కుమార్



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి సీఐగా సురేష్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న శివరామిరెడ్డి ఆరునెలల క్రితం బదిలీపై తిరుపతి ట్రాఫిక్ కు వెళ్లారు. అప్పటినుంచి చంద్రగిరి ఇంచార్జి సిఐగా భాకరాపేట సిఐ ఇమ్రాన్ వ్యవహరిస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి సొంత మండలం అయిన చంద్రగిరిలో సిఐ లేకపోవడంతో పలు సమస్యలు తలెత్తాయి. దీంతో చంద్రగిరికి నూతన సిఐగా సురేష్ కుమార్‌ను బదిలీ చేశారు. సురేష్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతన సిఐ గతంలో చంద్రగిరి, రామచంద్రాపురం ఎస్సైగా విధులు నిర్వహించారు. రెడ్ సాండల్ టాస్క్‌ఫోర్స్‌లో సీఐగా, పుత్తూరు సిఐగా పనిచేశారు. చంద్రగిరి పరిస్థితులు బాగా తెలిసిన అధికారి సీఐగా రావడంతో పలువురు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐ సురేష్ కుమార్ ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అందరి సహకారంతో ముందుకు పోతామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్ సిస్టంలో అమలు చేస్తామని ఆయన వివరించారు.

## ఉపాధిహామీ కూలీలకు ఈ కేవైసీ తప్పనిసరిచేసిన ప్రభుత్వం



**శాంతిపురం, మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో భాగముగా మండల మునందు పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని ఎంపీడీవో ఏ పీ ఆర్ కుమార్ తెలిపారు. మండలంలోని కడపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని బి.ఎం.గొల్లపల్లె గ్రామంలో జరుగుచున్న ఈకేవైసీ చేస్తున్న పనితీరును పరిశీలించారు. ఈ సంధర్భముగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధిహామీ పథకములో పని చేసేందుకు ఈకేవైసీ తప్పనిసరి చేసుకోవాలన్నారు. మండలంలో 19401 జాబ్ కార్డు దారులకు గాను ఇప్పటి వరకు 14208 జాబ్ కార్డు దారులకు ఈకేవైసీ చేసారని మిగిలిన, వారికి వెంటనే ఈ కేవైసీ చేయాలని ఉపాధిహామీ సిబ్బందికి సూచించారు. ఉపాధిహామీ కూలీలు కూడా ఉపాధిహామీ సిబ్బందికి సహకరించి, ఈకేవైసీ పూర్తిచేసుకోవాలని ఎంపీడీవో కోరారు. ఈ పరిశీలనలో ఉపాధిహామీ సిబ్బంది శంకరప్ప, బాలకృష్ణులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను వినియోగించుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఆధార్ సేవలను విద్యార్థు వినియోగించుకోవాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం కోరారు. మండలంలోని పచ్చికాపలం, జక్కిదన సచివాలయాల పరిధిలో శుక్రవారం ఆధార్ క్యాంపులను నిర్వహించారు. పచ్చికాపలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధార్ సేవలను ఎంపీడీవో ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఆధార్ క్యాంపులను వినియోగించుకుని ఆధార్ సేవలను పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ దామోదరం, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ సహాయకుడు కార్తీక్, డిజిటల్ అసిస్టెంట్ అఖిల్, సి ఆర్ పి లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చల్లా బాబుపై అసత్య ప్రచారాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో సీనియర్ టిడిపి నాయకులు పోలీస్ గిరి, ఏఎంసీ చైర్మన్ సమీపతి యాదవ్ , మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పై పేస్ బుక్‌లో వచ్చిన అసత్య వార్తలను ఖండించారు. వారు మాట్లాడుతూకొంతమంది వ్యక్తిగతంగా కక్ష పెట్టుకుని అబాండాలు మోపుతున్నారని, గత 30 ఏళ్లుగా టిడిపి పార్టీని అంటిపెట్టుకొని పార్టీలో కొనసాగుతూ రాజకీయంగా ఎదుగుతున్నారని, మా నాయకుడుచల్లా బాబు పై వచ్చిన అసత్య ప్రచారాలు తప్పు అని, తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కొంతమంది నాయకులు వైసీపీ వాళ్లతో కుమ్మక్కై ఇవి చేస్తున్నారని మా చల్లా బాబు మచ్చలేని వ్యక్తి అన్నారు.

## హెల్తీ లైఫ్ హెల్తీ ఏపీ అంశంపై ఓరియంటేషన్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రపంచ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా శుక్రవారం ధృతి హాలులో హ్యాండ్ వాష్ ఫర్ హెల్తీ లైఫ్ అండ్ హెల్తీ ఏపీ అంశంపై ఓరియంటేషన్ సెషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మావతి మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి చంద్రశేఖర్ హాజరై పరిశుభ్రతలో భాగమైన చేతులు శుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. రోగనిరోధకత, ప్రజారోగ్య పరిరక్షణలో దీని పాత్రను స్పష్టం చేశారు. విద్యార్థులు మంచి పరిశుభ్రత అలవాట్లు అలవరచుకోవాలని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొ.ఐ.వి. లలిత కుమారి,డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ.కె.ఉషా రాణి, డా.వై.సునీత, డా.షేక్ వజీహా, డా వి.భార్గవి రెడ్డి పాల్గొని ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల కృషిని ప్రశంసించారు. ఇందులో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్రిస్ సిటీ పనులను పరిశీలించి ఉన్నతాధికారులు



**గూడూరు, మేజర్‌న్యూస్:** తీరప్రాంతంలో నిర్మాణంలో ఉన్న క్రిస్ సిటీ పనులను ఎన్ఐసిడి సిఇఓ రజిత్ కుమార్ షైనీ పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం ప్రాజెక్ట్ ప్రాంతానికి వచ్చిన ఆయన అక్కడ జరుగు తున్న పనులపై ప్రాజెక్ట్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగంత అక్కడ నెలకొని ఉన్న భూ సమస్య లపై ఎపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్ వివరించారు. స్థానిక రెవెన్యూ అధికారులు భూ సమస్య లపై తక్షణం చర్యలు తీసుకుని పరిష్కారం చూపాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆర్‌డిఓ బాను ప్రకాస్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## గుంతలు పూడ్చిన ఆర్అండ్‌బి అధికారులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి అధి కారులు శుక్రవారం పుంగనూరు నుండి ముల్బాగల్ మీదుగాబెంగళూరు వెళ్లే రోడ్డు గుంతలను జెసిబిల సహాయంతో టిప్పర్లతో మట్టి తోలి పూడ్చారు. కార్యక్ర మంలో టిడిపి నాయకులు వెంకటరమణ రాజు, సుబ్రహ్మణ్యం రాజు, దినేష్ పాల్గొన్నారు.

## కాలింగి వైపు వెళ్లే వాహనదారులకు రక్షణ కల్పించండి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలం చిట్టత్తూరు కాలింగి వైపు రాకపోకలు కొనసాగించే వాహనదారులు రక్షణ కల్పిం చాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు. సుమారు 20 గ్రామాలు ప్రజలు ప్రతినిత్యం వాహనాలు రాకపోకలు కొనసా గిస్తున్నారు. చిట్టతూరు దగ్గర శాంతిపురం కాలవ నిరంతరం పారడంతో వాహనదారులు జారి పడిపోతున్నారు. ప్రతిరోజు 10 నుంచి 15 మంది వరకు జారి పడుతున్నారు. పసిపిల్లలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు జారిపడి పోతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని, గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

## కట్టు కాలువ గండి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పంచాయతీ పద్మ సరస్సు గిరిజన కాలనీ సమీపంలో ఉన్న పాచి గుంట నుంచి పద్మ సరస్సుకు వెళ్లే కట్టు కాలవ గత వర్షాలకు 31 /8/2020 సంవత్సరంలో తెగిపోయింది. నీరు వృధా కావడంతో వెంటనే కాలువకు సంబంధించి అంచనాలు సిద్ధం చేయాలని అప్పటి మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి 20 లక్షలు నిధులు మంజూరు చేశారు. అయితే అప్పటినుంచి కాల్వ మరమ్మత్తు చేయలేదు. ఆ యొక్క నిధులు ఏమయ్యాయో తెలియలేదు. తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఆ కాలువ పూర్తిగా తెగిపోయింది. దీంతో కోట చెరువు పూర్తి స్థాయిలో నిండిపోయింది. పద్మ సరస్సు చెరువు నీరు రావడం లేదు. కోట చెరువులో దాదాపు రైతులు పండించిన పంట పూర్తిగా నీటిమయమ యింది. మండలంలో ఉన్న చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. రెవిన్యూ శాఖ అధికారులు మరియు జిల్లాస్థాయి అధికారులు ప్రతి చెరువును సర్వే నిర్వహించి ఆక్రమం తొలగించాలని మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## గ్రామీణ జానపద కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** జానపద గ్రామీణ కళాకారులందరికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు మం జూరు చేసి వారికి ప్రభుత్వం ద్వారా అందించాల్సిన సంక్షేమ పథకాలను అందజేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య డిమాండ్ చేశారు శుక్రవారం తిరుపతి బైరాగి పట్టెడ లోని పిల్ల పాలెం వాసుదేవ రెడ్డి గ్రంథాలయంలో సి నారాయణ దాసు అధ్యక్షతన గ్రామీణ జానపద ఆధ్యాత్మిక కళాకారుల సంఘం గురుపుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెంచలయ్య మాట్లాడుతూ రోజురోజుకు అంతరించిపోతున్న గ్రామీణ జానపద కళారూపాలను బతికించు కోవలసిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో డప్పు డోలు నవరంజమేళం చెక్కభజన కులుకు భజన కోలాటం వీధి బాగోతం బుర్రకథ నాటక రంగం లాంటి అనేకమంది కళాకారులు తమ కళల ద్వారా సమాజంలో ప్రజలను చైతన్య పరుస్తూ ఆనందింపజేస్తున్న కళాకారులందరికి ప్రత్యేకమైన గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జె నాగరాజు, గ్రామీణ జానపద ఆధ్యాత్మిక కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ ముకుందయ్య కళాకారులు బి నాగభూషణం ఫ్లూట్ సుబ్బు టీ మనీ మునిరాజా హోటల్ వెంకటేశ్వరరావు, భాస్కరాచారి ,బాలకృష్ణ మాతయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం మున్సిపల్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టినట్లు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని ప్రధాన కాలువలలో 40 రోజుల్లోపు తొలగింపు పూర్తవుతుందని కమిషనర్ తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలువలను శుభ్రం చేయడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. మురుగునీటి కాలువల్లో దోమలు వృద్ధి చెందకుండా మలాథియన్ స్ప్రే, బ్లీచింగ్ పౌడర్ వేస్తున్నారు.మురుగు కాల్వలను శుభ్రం చేసి నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకున్నారు. దోమల బెడదను నివారించడానికి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బుట్టల్లోనే వేయాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



## ఆలయ పునః నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలి : ఎమ్మెల్యే పులివర్తి నాని

**తలకోన సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న నాని**

**- పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఈవో, అర్చకులు**



**ఎర్రావారిపాలెం, మేజర్ న్యూస్:** తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామివారిని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఆలయ ఈవో, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణంలో జరుగుతున్న ఆలయ పునః నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలని సూచిం చారు. నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా పనులు చేయాలని కాంట్రాక్టర్, ఈవో ను కోరారు. కోనేరు నిర్మాణ పనులను, ఆలయ సమీపంలో అధునాతన సౌకర్యాలతో నూతన వసతులతో నిర్మించిన గదులను పరిశీలించారు. 2026 నూతన సంవత్సరం జనవరి కల్లా మొదటి దశ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్, ఈఓ ను కోరారు. ఈ కార్యక్రమంలో తలకోన కార్యనిర్వహణ అధికారి రవీంద్ర రాజు, తలకోన బోర్డు చైర్మన్ సోమనాథ రెడ్డి, ఆలయ అర్చకులు ప్రసాద్ స్వామి, ప్రసన్న కుమార్, మండల అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, పార్లమెంటు కార్యదర్శి మధు, యూత్ ప్రెసిడెంట్ నిరంజన్, చిత్తూరు పార్ల మెంట్ కన్వీనర్ మల్లారి దేవి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఉపాధ్యక్షురాలు శివ రాణి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కుంభ నాగరాజ, రైతు కార్యదర్శి ప్రసాద్ నాయుడు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిన్నప్ప రెడ్డి, కేశవులు నాయుడు, జైపాల్ రెడ్డి , ఆలయ అధికారులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పల్లె వెలుగు బస్సులో పొగలు

**-కోట నుంచి నాయుడుపేటకు వస్తున్న వాకాడు డిపో పల్లె వెలుగు బస్సులో పొగలు**

**-పొగలు రావడాన్ని గుర్తించి బస్సును ఆపేసిన డ్రైవర్**

**- ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు**



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** కోట నుంచి నాయుడుపేటకు వస్తున్న వాకాడు పల్లెవెలుగు బస్సులో పొగలు వ్యాపించిన సంఘటనఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేటలో తుమ్మూరు సమీపంలోని పాత తహశీల్దార్ కార్యాలయం వద్ద చోటు చేసుకుంది. బస్సు బ్రేక్ డ్రమ్ములో నుంచి పొగలు వస్తుండటాన్ని గుర్తించిన డ్రైవర్ బస్సును నిలిపి వేయడంతో ప్రమాదం తప్పింది. ప్రయాణికులను కిందకు దింపివేసి బస్సును ఆర్టీసీ బస్టాండ్‌కు తరలించారు.

## అవినీతికి సామ్రాజ్యంగా విద్యుత్ సంస్థలు

**-వేలకోట్ల రూపాయలు ప్రజాధనం దోపిడీ**

**-రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**




**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్రం లోని విద్యుత్ సంస్థలు అవినీతికి సామ్రాజ్యంగా మారుతున్నాయని, వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని పాలకులు కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అందజేస్తున్నారని పలువురు వక్తలు విమర్శించారు. సెంటర్ ఫర్ లిబర్టీకి చెందిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యుత్ అవినీతి, నింగికెగుతున్న కరెంటు బిల్లులు అనే అంశంపై పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో కలిపి శు క్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఏబి.వెంకటేశ్వర్లు మాట్లా డుతూ విద్యుత్ సంస్థలు పకడ్బందీగా అవినీతి సామ్రాజ్యంగా నిర్మితమ య్యాయి అన్నారు. గతంలో, ప్రస్తుతం ఉన్న రెండు ప్రభుత్వాలు అవినీతి ప్రేమకథను రాష్ట్రంలో సాగించాయని, హీరోలు ఇద్దరైనా హీరోయిన్ మాత్రం ఒకరేనని విద్యుత్ కాంట్రాక్టర్ షిరిడి కంపెనీని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. 25 సంవత్సరాల క్రితం ఇచ్చిన విద్యుత్తు సంస్కరణల వల్ల ఫలితం లేకపోగా, విద్యుత్ సంస్థలు నష్టాలు బాటలో పడ్డాయి అన్నారు. కార్పొరేషన్లుగా ఏర్పడిన మూడు సంస్థలకు స్వయం ప్రతిపత్తి కల్పించడంతో, ఓ రిటైర్డ్ హైకోర్టు జడ్జి ద్వారా ఇఆర్సి దీని పరిరక్షణకు ఏర్పాటు చేసిన పెద్దగా ప్రయోజనం లేకుండా అవినీతికి అడ్డగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి, ప్రస్తుత కూట మి ప్రభుత్వం రెండు శిరిడి విద్యుత్ కంపెనీకి కాంట్రాక్టు అప్పగించడం కోసం, వేలకోట్ల రూపాయలు దోచి పెట్టేందుకు సహకరించారని విమర్శించారు. ఇఆర్సి అనుమతులు కూడా లేకుండానే కొనుగోలు చేయడం దారుణం అన్నారు.విద్యుత్ సంస్థల అవినీతిని అరికట్టాలని పిలుపునిచ్చారు.సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ మాట్లాడుతూ డిస్కమ్ లలో జరుగుతున్న అవినీతిపై మీడియా సంస్థలు పెద్దగా స్పందించడం లేదని, ప్రతి ఒక్కరూ దీనిపై స్పందించి అరికట్టాలన్నారు. ఆర్పిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ పేదలకు బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే అనేక పథకాలను రద్దు చేస్తున్న ప్రభుత్వం, కార్పొరేట్ శక్తులకు మాత్రం లక్షలాది కోట్ల రూపాయలను దోచిపెట్టడం బాధాకరమన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు మోహన్ కుమార్ రాజు మాట్లాడుతూ వ్యాపారులు సైతం ఈ అవినీతిపై పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో లక్ష్మీనారాయణ, భవాని ప్రసాద్, చక్రవర్తి, రిటైర్డ్ ఈఈ దేవేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి,చిన్నం పెంచలయ్య,రాధాకృష్ణ,బిఎస్పి నాయకులు రామచంద్ర, వెంకటరత్నం, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వైసిపి పంచాయతీ కమిటీలు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రానున్న కాలంలో కార్యకర్తల సంక్షేమానికి,రక్షణకు పెద్దపీట వేసి పార్టీ పటిష్టతకు జగన్ మో హన్‌రెడ్డి కృషిచేస్తారని చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం రాళ్ళబుదుగూరు 64 పెద్దూరు సి బండపల్లి పంచాయతీలకు కమిటీల ఏర్పాటుకు సమావేశమయ్యారు. పంచాయతీల్లో కమిటీ మేంబర్లు కీల కమని జిల్లా ఉపాధ్యక్షుడు అన్నారు. పార్టీకి కష్టపడే వారికి అధిష్టానం ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని మండల పార్టీ కన్వీనర్ దండపాణి అన్నారు.మండల పరిధిలోని పార్టీ సమావేశాలు ఏర్పాటు ఒక పంచాయతీకి 15 మందితో పంచాయితీ కమిటీలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాజీ రెస్కో చైర్మన్ చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ పార్టీకి పట్టుకొమ్మలైన కార్యకర్తలకు జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన డిజిటల్ బుక్ కొండంత అండ అని,కార్యకర్తలకు భీమా సౌకర్యం,గుర్తింపు కార్డులు అందజేయడానికి పార్టీ కృతనిశ్చయంతో ఉందన్నారు. రాళ్ళబుదుగూరు పంచాయతీ వైసిపి అధ్యక్షుడిగా నిషార్‌ను, పంచాయతీ వైసిపి అధ్యక్షుడిగ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ నాగమణి, విజయ్ ఎంపీటీసీ రమేష్ అప్పి రెడ్డి నడింపల్లి చలపతి, మురుగేష్ సురేష్ మనీ శ్రీరాములు నాగరాజు వీరప్ప, సర్పంచ్ కుమార్ రాజా రాధాకృష్ణ మునెప్ప విశ్వనాథ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 30వరకు స్పెషల్ ఆధార్ క్యాంపులు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** అక్టోబర్ 30వ తేదీ వరకురాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల కోసం స్పెషల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బాలాజీ తెలిపారు. పాఠశాల విద్యార్థుల బయోమెట్రిక్ అప్డేటెడ్ కోసం స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.పెద్దపంజాణి మండలంలో శుక్రవారం 42 మంది విద్యార్థులకు బయోమెట్రిక్ అప్డేటెడ్ చేయించడం జరిగిందన్నారు.మండలంలో పెద్దారిగుంట, పెద్దపంజాణి, గుట్టూరు పాఠశాలల వద్ద స్పెషల్ ఆధార్ క్యాంప్స్ జరుగుతున్నాయని తెలిపారు. మండలంలో ఐదు నుండి 15 సంవత్సరాలలోపు వయసు కలిగిన461 పిల్లలకు,15 సంవత్సరాలు పైబడిన వాళ్ళు 30 మంది మొత్తం 491 మందిబయోమెట్రిక్ అప్డేటెడ్ కోసం ఉన్నారన్నారు. పెద్దపంజాణి మండల ప్రజా పరిషత్ పాఠశా లలో జరుగుతున్న ఆధార్ క్యాంప్ ను ఎంపీడీవో బాలాజీ , హెచ్ఎం బాబు రెడ్డి తో కలిసి పరిశీలించారు.

# తిరుమలలో జలకళ సంతరించుకున్న జలాశయాలు





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఐదు ప్రధాన జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. తిరుమలలో పాపవినాశనం, ఆకాశగంగ, గోగర్భం, కుమారధార, పసుపుధార జలాశయాలు ప్రధాన నీటి వనరులుగా ఉన్నాయి. వరదనీటి ప్రవాహంతో మొత్తం ఐదు జలాశయాల్లోకి నీరు చేరుకుంటోంది. గోగర్భం డ్యామ్ పూర్తిగా నిండిపోవడంతో ఒక గేటును తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుత నీటి నిల్వలు తిరుమలకు 215 రోజుల తాగునీటి అవసరాలకు సరిపోతాయి. శుక్రవారం ఉదయం 8 గంటల సమయానికి జలాశయాల నీటిమట్టం వివరాలు ఇలా ఉన్నాయి. పాపవినాశనం డ్యామ్ 696.05 మీ., 697.14 మీ. నిల్వ సామర్థ్యం 5240.00 లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 4890.65 లక్షల గ్యాలన్లు, గోగర్భం డ్యామ్ 2893.80 అడుగులు, 2894.00 అడుగులు నిల్వ సామర్థ్యం 2833.00లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 2804.89 లక్షల గ్యాలన్లు, ఆకాశగంగ డ్యామ్ 63.10 మీ, 865.00మీ, నిల్వ సామర్థ్యం 685.00 లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 537.00 లక్షల గ్యాలన్లు, కుమారధార డ్యామ్ 896.15 మీ, 898.24మీ, నిల్వ సామర్థ్యం 258.98 లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 3739.05 లక్షల గ్యాలన్లు, పసుపుధార డ్యామ్ 893.20 మీ., 898.24 మీ. నిల్వ సామర్థ్యం 1287.51 లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 548.16 లక్షల గ్యాలన్లు.

# విద్యా వ్యవస్థ జీతాల్లో పక్షపాతం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండల విద్యాశాఖ వ్యవస్థలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు సక్రమంగా అందడం లేదంటూ కంప్యూటర్ ఆపరేటర్ ఉపాధ్యాయులు పట్ల పక్ష పాతం ప్రదర్శిస్తున్నారని,ఈ మేరకు మండలంలో ఉన్న ఉపాధ్యాయ సంఘాల నేతలు ఒక వర్గం కంప్యూటర్ ఆపరేటర్‌ను తొలగించాలని జిల్లా విద్యాశాఖకు ఫిర్యాదు చేశారు. జిల్లా విద్యాశాఖ విభాగం అధికారి సీయంఓ సురేష్ బాబు మండలానికి విచ్చేసి ఉపాధ్యాయ సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఓ పక్క మరో వర్గం ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్‌ను విధుల్లో కొనసాగించాలాని వారు సిఎంఓకు తెలిపారు. దీంతో ఇరువురి ఉపాధ్యాయ సంఘాల నేతల మధ్య కొద్దిపాటి సేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. ఉపాధ్యాయ సంఘాల మధ్య రాసాబసతో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సమావేశంలో స్వీకరించిన నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బి.వెంకటేశ్వర్లు, ఎం.శంకరయ్య సిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కౌన్సిల్ సమావేశాన్ని రౌడీయిజానికి వేదికగా మార్చిన కూటమి ప్రభుత్వం

## ఎంపీ గురుమూర్తి ఆగ్రహం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా అధికార కూటమి పార్టీ వ్యక్తులు సెనెట్ హాల్‌లోకి ప్రవేశించి కార్పొరేటర్‌పై దాడి చేసిన ఘటనపై తిరుపతి ఎంపీ గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ తిరుపతిని గ్రేటర్ తిరుపతిగా విస్తరించే అంశాన్ని ప్రధాన అజెండాగా పెట్టాలని కోరారు. ప్రజల సమస్యలపై చర్చించాల్సిన పవిత్ర వేదిక అయిన కౌన్సిల్ హాల్‌లో పట్టపగలు గుండాయిజాన్ని ప్రోత్సాహించడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఎంపీ మండిపడ్డారు. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో భద్రత ఉండాల్సిన సమావేశ మందిరంలోనూ దాడులు జరగడం ప్రభుత్వ వైఫల్యమని స్పష్టం చేశారు. గతంలో డిప్యూటీ మేయర్ ఎన్నికల సమయంలో తమ కార్పొరేటర్లను అపహరించడానికి బయట దాడులకు పాల్పడితే, ఇప్పుడు ఏకంగా సెనెట్ హాలు లోపలే దాడి జరగడం కూటమి ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం తిరుపతిలో మద్యం ఏరులై పారుతున్న పరిస్థితుల్లో మత్తులో వ్యక్తులు సామాన్య ప్రజలపై దాడులు చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో తిరుగుతున్నాయని ఎంపీ గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. మంచి అజెండాపై చర్చ జరుగుతున్న సమయంలో దానిని అడ్డుకునేందుకే కుట్రపూరితంగా ఈ దాడి జరిపించిందని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రౌడీయిజాన్ని ప్రోత్సాహస్తుందా అని ప్రశ్నించిన ఎంపీ, దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి అరాచక ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.



# యాత్రికులను మోసం చేస్తున్న వ్యక్తి అరెస్టు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** శ్రీవారి దర్శనాలు, వసతి ఏర్పాటు చేస్తానని నమ్మబలికి భక్తులు యాత్రికులను మోసం చేస్తున్న తిరుపతి రాఘవేంద్ర నగర్ కు చెందిన పూరిగిళ్ళ వంశీకృష్ణ (32) శుక్రవారం జీఎన్‌సి టోల్గేట్ వద్ద తిరుమల టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు యాత్రికులకు ట్రావెల్స్ పేరుతో పరిచయం పెంచుకొని, తనకుతెలిసిన టీటీడీ ఉద్యోగుల ద్వారా దర్శనాలు, వసతి ఏర్పాట్లు చేస్తానని చెప్పి వారి వద్ద నుండి డబ్బులు తీసుకున్నట్లు విచారణలో తేలిందని టుటౌన్ సీఐ శ్రీరాములు తెలిపారు. తమిళనాడు సేలం జిల్లాకు చెందిన కేకే శివకుమార్ నుండి రూ.31,400, తెలంగాణకు చెందిన మహేష్ నుంచి రూ.72వేలు, తిరుపతి మల్లగుంటకుకు చెందిన హరిప్రసాద్‌ను పరిచయం చేసుకొని రూ.6 వేలు ఇలా మొత్తం 1.09,400 స్వాహా చేసినట్లు తెలిపారు. డబ్బు తీసుకున్న భక్తులకు దర్శనాలు, వసతి ఏర్పాట్లు చేయకుండా వచ్చిన సొమ్మును మొత్తం బెట్టింగ్, విలాసాలకు పాల్పడుతున్నట్లు తెలియజేశారు. ముద్దాయి నుంచి ఒక మొబైల్ ఫోను, కారు, రెండు బ్యాంకు పాస్ పుస్తకాలు స్వాధీనం చేసుకుందామని, తమ విచారణలో నిందితులు వద్ద రెండు బ్యాంకు అకౌంట్లు ఉన్నాయని, వాటి ద్వారా ఒక సంవత్సరం కాల వ్యవధిలో రూ.25లక్షలు పైగా లావైదేవిలు చేసినట్టు గుర్తించామన్నారు. శ్రీవారి దర్శనాలు, సేవలు, వసతి ఏర్పాట్లు పేర్లతో అనేకమందిని మోసం చేసినట్లు వెల్లడైందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్సైట్ ద్వారానే సేవా టికెట్లను పొందాలని, మోసం చేసే వారి పట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని, మోసపోయిన భక్తులు తిరుమల వన్ టౌన్ 9440796769, తిరుమల టూ టౌన్ 9440796772 పోలీసులను సంప్రదించాలని కోరారు.



# ఈత కోసం వెళ్ళిన నలుగురు బాలురు గల్లంతు

**ఒక బాలుని శవం లభ్యం**

**డ్రోన్ల సహాయంతో ముమ్మరంగా గాలింపు చర్యలు**

**ఏ చిన్న అవకాశం ఉన్న ఉపయోగించుకోవాలి**

**గాలింపు బృందాలకు జిల్లా ఎస్పీసూచనలు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేదాంతపురం వద్ద శుక్రవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో స్వర్ణముఖి నదిలో సరదాగా ఈతకు దిగిన నలుగురు బాలురు ఆకస్మికంగా పెరిగిన నది ప్రవాహానికి కొట్టుకుపోయి గల్లంతయ్యారు. సమాచారం అందిన వెంటనే తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్పీ స్థానిక పోలీసు సిబ్బంది, ఫైర్ సిబ్బంది ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలతో కలిసి రక్షణ శోధన చర్యలను ముమ్మరం చేశారు. ఇందులో డ్రోన్‌ల సహాయంతో గాలింపు, పరిశీలన చర్యలు కూడా చేపట్టబడినవి. సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతుంది. రక్షణ చర్యలలో భాగంగా ఒక బాలుని మృతదేహాన్ని పోలీసులు రిస్క్ చేసి వెలికి తీశారు. మిగిలిన ముగ్గురు బాలుర కోసం పోలీసులు, ఫైర్ సిబ్బంది ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో శోధన చర్యలను కొనసాగిస్తున్నారు. స్వర్ణముఖినది ఇతర జలాశయాలలో నీటి ప్రవాహం తీవ్రంగా ఉన్నందున, ప్రజలు, ముఖ్యంగా యువత పిల్లలు ఈతకు, స్నానానికి లేదా ఆటపాటల కోసం వెళ్లరాదని ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, మంచి పర్యవేక్షణతో ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ 112కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.




విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు

సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.నాయుడుపేట

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



# కనకదుర్గమ్మ ఆలయంలో అన్నదానం ప్రారంభం

– భారీగా తరలివచ్చిన భక్తులు – అమ్మవారికి ప్రత్యేక పూజలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాస మంగాపురం లో వెలిసిన కనకదుర్గమ్మ (వస్కోటు ఎల్లమ్మ) ఆలయంలో శ్రీనివాసమంగాపురం గ్రామస్తులు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. శుక్రవారం అమ్మవారికి అర్చనలు అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారి ఎదుట కనకదుర్గమ్మ కు జే అంటూ నినాదాలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం అమ్మవారి ఎదుట నైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని చిత్తూరు జెడ్పి సీఈఓ రవికుమార్ నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఆయన కనకదుర్గమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. ప్రారంభించారు. శ్రీవారి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రతి శుక్రవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. దాతల సైతం సహకరించాలని వారు కోరారు. పురాతన అమ్మవారి ఆలయంలో గ్రామస్తులు పూజలు నిర్వహించుకునేందుకు ప్రతి శుక్రవారం పెద్ద ఎత్తున రావాలని వారు కోరారు. అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామస్తులు గేట్.మనీ, మోరపు వాసు, మబ్బు మహేష్, ఉదయగిరి కుమారు, కోలా పురుషోత్తం,.ఐ.బాలసుబ్రమణ్యం, సకల భాను, మాలతి, మంజుల, కంచమ్మ, పూల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించండి

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు డిపో ఆవరణంలో ఎన్ ఎం యు ఏ ఆధ్వర్యంలో న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరసనలు తెలియజేశారు. శుక్రవారం ఎం ఎం యు ఏ మూడవ విడుదల ప్లే కార్డులు పెట్టి డిమాండ్ డిస్ ప్లే కార్డుల ద్వారా తమ యొక్క డిమాండ్లపై పరిష్కరించాలన్ని, డిపో మేనేజర్ మొండి వైఖరి పై నిరసన గా తెలియపరచడమైనది. ఈ సందర్భంగా ఎన్ఎంయు ఏ అధ్యక్షులు, కార్యదర్శులు మాట్లాడుతూ మాట్లాడుతూ ed(0) హెడ్ ఆఫీస్ వారు ఇచ్చిన సర్కులర్లను అమలు పరచాలని, ఓడి డ్యూటీలను సర్కులర్ ప్రకారం ఇంప్లిమెంట్ చేయాలి, డిపోలో ఉన్న ఉద్యోగులకి అన్ని క్యాటగిరి లో ఉన్నవారికి లోన్లు ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకి హెడ్ ఆఫీస్ లోనే రెండు మూడు రోజులు లీవులు ఇవ్వాలని డిమాండ్ల పేర్కొన్నారు, డిపో మేనేజరు ఛాంబర్ లోనే ఉద్యోగ సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు, గత నెల 29 9 2020 తేదీన ఇచ్చిన ఇచ్చిన సమస్యలన్నీ పరిష్కరించారం చేయవలసిందిగా డిమాండ్ తెలియజేస్తున్నామన్నారు, ఎండి ఆదేశాల మేరకు 55 సంవత్సరాలు అయినా డ్రైవర్ల సీనియార్టీ ప్రకారం కండక్టర్ గా వాడుకోవాలని తెలియపరచడమైనది. ఈ నిరసన కార్యక్రమంలో సంపత్ కుమార్, ప్రశాంత్, ఎన్ ఎం యు ఏ నాయకులు తదితరులు ఉన్నారు.

# రేషన్ షాపు డీలర్లను సన్మానించిన తహసిల్దార్

**వాకాడు మేజర్ న్యూస్ :** వాకాడులో పనిచేస్తున్న ఇద్దరు రేషన్ డీలర్లను తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శుక్రవారం వాకాడు తాసిల్దార్ కార్యాలయం లోని మండలంలోని పనిచేస్తున్న రేషన్ డీలర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన మేరకు ఒకటో తేదీ నుండి 15వ తేదీ లోపు ఇచ్చిన రేషన్ బియ్యం ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉండి వేయాలన్నారు, బయోమెట్రిక్ ఇబ్బంది సమయంలో సర్వర్ వచ్చిందాకా ఉండి ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రేషన్ సరఫరా చేయాలన్నారు, వృద్ధులు, వికలాంగులు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరఫరా చేయాలన్నారు, సీనియర్ రేషన్ డీలర్లు దిబ్బయ్య, సుబ్రహ్మణ్యం శెట్టి లను ప్రజలకు రేషన్ సకాలంలో బియ్యం సరఫరా చేసిన దానికి తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిటి హంజు తులా ఖాన్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమంపై గోడ పత్రికలు ఆవిష్కరణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్‌సిపి నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమ గోడ పత్రికలను ఎంఎల్‌సి మేరుగ మురళీధర్ ఆవిష్కరించారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో గోడ పత్రికలు ఆవిష్కరణ సందర్భంగా ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పనంగా కట్టబెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో మద్యం షాపులను పారదర్శకంగా ప్రభుత్వమే నిర్వహిస్తుంటే ఈరోజు ప్రభుత్వం మద్యం షాపులన్నిటిని టిడిపి నేతలకు కట్టబెట్టి పరిమిట్ రూములు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగిస్తుందన్నారు. వ్యవస్థలను కారు చౌకగా ఎకరా వంద రూపాయలకు కట్టబెడుతున్న తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ఏ ప్రభుత్వమైన ఐదేళ్ల కాలంలో ఒక మెడికల్ కళాశాలను తీసుకురావడం అంటే విప్లవాత్మకమైన మార్పని అలాంటిది 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేశానని చెబుతున్నా రాష్ట్రానికి ఇప్పటివరకు ఒక్క మెడికల్ కళాశాలను కూడా తీసుకురాలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేవూరు విజయ్‌మోహన్‌రెడ్డి మండల కన్వీనర్లు పలగాటి సంపత్‌రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, బొమిడి శ్రీనివాసులు, నాయకులు ఓడూరు బాలకృష్ణారెడ్డి, కోడూరు మీరారెడ్డి నాశిన నాగులు, నందవరం సుబ్బారావు, మండ్ల రాజేష్ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# నెలబల్లి రెట్టపల్లి ఉన్నతపాఠశాలలో లయిన్స్ క్లబ్

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఈవెంట్ లో భాగంగా చిల్లకూరు మండలం ఎన్ఆర్ పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. లయన్స్ రీజియన్ చైర్మన్ ఆదర్శ కృష్ణమూర్తి క్లబ్ విజిట్ సందర్భంగా పాఠశాల పిల్లల మధ్యలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ గూడూరు లయన్స్ క్లబ్ విద్య పట్ల చూపుతున్న శ్రద్ధనులైన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ అభినందించారు. లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితిలో శాంతికాముఖ దేశమైన భారతదేశం భాగస్వామిక దేశంగా ఉందని తెలిపారు. రిటైర్డ్ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్ గిరినాథ్ మాట్లాడుతూ పిల్లల చదువు పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి ఉండాలని పేద పిల్లల చదువును ప్రోత్సహించాలని తెలిపారు. సీనియర్ సభ్యులు మల్లెమాల మురళి రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణ పిల్లలకు ముఖ్యమని క్రమశిక్షణ ప్రతి ఒక్క విద్యార్థి అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కన రమణయ్య, లయన్ మురళి రెడ్డి, సీనయ్య, ట్రెజరర్ వీరేంద్రనాథ్, సెక్రటరీ రావూరి రవిచంద్ర హై స్కూల్ హెడ్మాస్టర్ విజయలక్ష్మి విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం ఆలయంలో కంద షష్టి వ్రత పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సదాశివేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం 7-30 గంటల స్వామి వారి పూజ కార్యక్రమము కంద షష్టి వ్రత పూజా కార్యక్రమంలో భాగంగా స్వామి వారి అభిషేక పూజలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, కమిటీ సభ్యులు, ఉభయ దాతలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# వైయస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

**కుప్పం,మేజర్ న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చింది. ఆ పార్టీ అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో ప్రజా ఉద్యమం పోస్టరును ఆవిష్కరించారు. కుప్పం ఎమ్మెల్సీ భరత్ కార్యాలయంలో నిర్వహించిన



పోస్టరు ఆవిష్కరణ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గ కేంద్రంలో అక్టోబరు 28న నిర్వహించే ర్యాలీ నేపథ్యంలో పోస్టరును ఆవిష్కరించినట్లు నాయకులు తెలిపారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పట్ల తమ వ్యతిరేకతను వ్యక్తపరుస్తామన్నారు. ర్యాలీ అనంతరం అధికారులకు వినతి పత్రం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త కె ఆర్ జె భరత్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి భాగ్యరాజ్ , కుప్పం మునిసిపల్ వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు ఏం. ఆర్ మోహన్ రామ్,మునిరాజు కౌన్సిలర్లు, ఎం .నాగరాజు, మణి, విజయకుమార్, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, ,మూర్తి, శివ, అజయ్,నరేష్, మురళి ,అవినాష్ ,తదితరులు పాల్గొన్నారు.

# చింతలపాలెంలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం

– వైసిపి నేత అధ్యక్షులు కే రమణయ్య యాదవ్

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ సీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు, మేరకు శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఏర్పేడు మండలం చింతలపాలెం గ్రామంలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్, మండల ఇంచార్జి గున్నేరి కిశోర్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, సింగిల్విండో మాజీ చైర్మన్ నాగార్జున రెడ్డి, బూత్ కమిటీ నియోజకవర్గం ఇంచార్జి బత్తి శెట్టి, సర్పంచ్ చింత బాలప్రసాద్ యాదవ్, మునెయ్య, అక్కుపల్లి లోకేష్ యాదవ్, పెంచల రెడ్డి, లోకేష్, అంజయ్య, జల్లి ప్రసాద్ యాదవ్, ప్రభు, శ్రీను , చిన్న, పత్తిపాటి నాగేశ్వర రావు చౌదరి, గ్రామ పార్టీ నాయకులు సుబ్బరాజ, మునిరత్నం, గోపాల్, రామ్మూర్తి, సురేష్, బాబు, శివ, హరిబాబు, నరసయ్య, సుబ్రమణ్యం, పెంచలయ్య, నాదముని, మురగయ్య, శేఖర్, జయచంద్ర, రమేష్, వెంకయ్య , శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో తనిఖీ అధికారులతో సమావేశం

**- జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** శుక్రవారం తిరుపతి రవాణా శాఖ అధికారి కార్యాలయంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులపై565 కేసులు నమోదు చేసి రూపాయలు 42, 95,331 అపరాధ రుసుము పన్నుల రూపంలో వసూలు చేయడం జరిగింది .పన్ను చెల్లించని వాహనాలపై పర్మిట్ లేకుండా , సరుకు రవాణా చేస్తున్న వాహనాలపై ఎక్కువ కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అధికారుల్ని సందర్భంగా నిర్దేశిస్తూ వాహన తనిఖీల్లో భాగంగా మరింత జాగ్రత్తగా అగ్నిమాపక నియంత్రణ పరికరము మరియు అత్యవసర ద్వారము మోటార్ వాహనాల నియమ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తనిఖీ నిర్వహించాలని చెప్పారు. ప్రయాణికులు వేగంగా వాహనం నడుపుతున్న డ్రైవర్ల పట్ల మద్యం సేవించి వాహనం నడుపుతున్న డ్రైవర్ల వ్యవహార శైలిపై అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారిపై తక్షణమే రవాణా శాఖ అధికారులకు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారులు వనం వెంకట సుబ్రహ్మణ్యం, దామోదర్ నాయుడు, మోహన్ కుమార్ ఆంజనేయ ప్రసాద్ , వెంకటరమణ నాయక్ , స్వర్ణలత పాల్గొన్నారు.

# అభినందన్ బర్తడే వేడుకల్లో ఎమ్మెల్యే మురళి మోహన్

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం కటిక పల్లి గ్రామానికి చెందిన గోపి తనయుడు అభినందన్ జన్మదిన వేడుకల్లో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ పాల్గొన్నారు గోపి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మురళీమోహన్ సన్మానించి సత్కరించారు అనంతరం అభినందన్ బర్తడే సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు మురళి ఎస్ఆర్ పురం మండల టిడిపి అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు త్యాగరాజుల నాయుడు బాబు నాయుడు,ప్రభుత్వ ఉపాధ్యాయుడు పరదేశి, జగదీష్ నాయుడు సతీష్ గుణశేఖర్ శేఖర్ నాగరాజు కేయం రవి,సూర్య లోకేష్ ఉదయ్ మురగయ్యా తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకారం

**- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం శుక్రవారం సాయంత్రం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఈవో బాపిరెడ్డి, దేవస్థానం అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. దేవస్థానం ధర్మకర్తలే మండలి సభ్యులుగా జి గోపినాథ్ , వి గుర్రప్ప శెట్టి, డి లక్ష్మమ్మ ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ ఈ ఓ బాపిరెడ్డి, బిజెపి నేత కోలా ఆనంద్ , నరసింహా యాదవ్ సమక్షంలో ఘనంగా జరిగింది. పాలకమండలి సభ్యులు ఆలయం ప్రతిష్టతను కాపాడుతూ ఆలయం అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం నిధులతో శ్రీకాళహస్తి నియోజకవర్గం రహదారులు అభివృద్ధి

**- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి.**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ లో నకిలీ పట్టాలపై సమగ్ర విచారణ చేస్తున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పంచాయతీరాజ్ అతిథి గృహంలో విలేకరులు సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ లో నవంబర్ 1 నుంచి 10 వతేదీ వరకు రాజీవ్ నగర్ స్పెషల్ డ్రైవ్ పేరిట అధికారులతో రాజీవ్ నగర్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన పట్టాలను విచారణ చేయుటకు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి తాను ప్రతిరోజు ఒక గంట పాల్గొంటానని గతంలో ఒరిజినల్ పట్టాలు ఉన్న పట్టాదారులు వారి ఒరిజినల్ పట్టాలతో పాటు ఆధార్ కార్డు తీసుకొని రాజీవ్ నగర్ డ్రైవ్ ఏర్పాటు చేసిన ప్రదేశానికి రావలసిందిగా కోరారు .ఈ డ్రైవ్ కార్యక్రమంలో ఆర్డిఓ.. ఎమ్మార్వోలు, వీఆర్వోలు, పాల్గొంటారని, రాజీవ్ నగర్ లో ఒరిజినల్ పట్టాదారులు తమ పట్టాలను అధికారులకు చూపిస్తే వారి వారి స్థలాలను ఈ కేవైసీ ద్వారా నమోదు చేపిస్తామని తెలియజేశారు. ఎవరైనా పట్టాలు తీసుకురానియెడల వారి స్థలాలను రద్దుచేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేసే విధంగా కార్యాచరణ చేపడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరు వారి వారి పట్టాలని తీసుకుని వచ్చి ఈ కేవైసీ చేయించుకుని. వారి వారి స్థలాలను భద్రపరచుకోవాల్సిందిగా కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రహదారులు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి పాలకమండలి ప్రమాణ స్వీకారం కూటమి ప్రభుత్వంలో చేస్తున్నట్లు తెలిపారు. కూటమిలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు కలిసి ముందుకు పోతున్నామని తెలిపారు.

## శ్రీకాళహస్తీశ్వరుడు పాలకమండలి సభ్యులుగా

# మాలలు అనర్హులని తేల్చిన శ్రీకాళహస్తి కూటమి పార్టీలు

**- జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు అడ్వకేట్ పులి శ్రీకాంత్**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి ఏర్పడినప్పటి నుంచి క్రమం తప్పకుండా మాలలకు అవకాశం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా అవకాశం ఇచ్చేవారు. అటువంటి ఆనవాయితీని తుంగలో తొక్కి మాలలు ట్రస్ట్ బోర్డ్ మెంబర్ కి పనికిరారని శ్రీకాళహస్తి కూటమి పార్టీలు నేతలు తేల్చి చెప్పారని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు అడ్వకేట్ పులి శ్రీకాంత్ విచారం వ్యక్తం చేశారు. కీర్తిశేషులు వల్లూరు ప్రకాష్ రావు ఎంతో శ్రమించి దళితులకు శివరాత్రికి మొదటి పూజ ఉండాలి అనే ఒక దీర్ఘ ఆలోచనతో ఎంతో శ్రమించి, ఎన్నో పోరాటాలు చేసి శివుడికి మొదటి పూజ మాలలు చేయాలనే ఒక నిర్ధారణ చేసి, ఈ దక్షిణ కైలాసం వాసిగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీకాళహస్తీశ్వరుడికి శివరాత్రి రోజు మొదట మాలలు ద్వారానే పూజ జరుగుతున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే, అటువంటి తరుణంలో నేడు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దాదాపు 50 వేల మంది మాలలు ఉన్నప్పటికీ, మాలలు శ్రీకాళహస్తీశ్వరునికి శివరాత్రికి మొదటి పూజ చేస్తున్నప్పటికీ నిన్న మొన్న విడుదల చేసిన ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు కూటమి పార్టీల్లో ఏ ఒక్కరికి కూడా అవకాశం కల్పించకపోవడం చాలా దురదృష్టకరం అన్నారు. మాలలు మీకు కేవలం ఊడిగాలు చేసే దానికి మాత్రమే పనికొస్తారని తేల్చి చెప్పినందుకు సంతోషం అని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగినప్పటి నుంచి మాలలకు అనుకూలంగా ఏ ఒక్క నిర్ణయం కూడా రాలేదు అన్న విషయం దీని ద్వారా మరింత బహిర్గతమైందన్నారు. మాలల్లారా ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ఎన్నో తరతరాలుగా వస్తున్న ఆనవాయితీని నేటి కూటమి పాలకులు నట్టేట ముంచారు. కాబట్టి ఇకనైనా మాలలు ఈ విషయం గుర్తించుకుని మీ మనుగడ సాగించాలని కోరుకుంటున్నానని తెలిపారు. నేడు తాను మాలలు అందరినీ ఒకటే ప్రశ్నిస్తున్నాను, అనగా ముఖ్యంగా నేను తెలుగుదేశం మాల, నేను బిజెపి మాల,నేను జనసేన మాల, అనేవారికి నా సూటి ప్రశ్న. అదే విధంగా నేతలకు కూడా నా సూటి ప్రశ్న అయ్యా మీరు మాలలను వాడుకొని రాజకీయాలు చేసి అందలమెక్కిన తర్వాత మాలలని నట్టేట ముంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఇకనైనా మాల సోదరులారా బుద్ధి తెచ్చుకొని మన జాతి మనుగడ కోసం ,మనకు రావాల్సిన హక్కుల కోసం పోరాడి, మన జాతి యొక్క ఐక్యతను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మాల సోదరుడు సోదరీమణి, ముఖ్యంగా యువత మీద ఆధారపడి ఉందని పిలుపు నిస్తున్నానన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పెళ్లకూరు మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలం వేదాంత పురం వద్ద స్వర్ణముఖి నదిలో ఈతకు వెళ్లి గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వరద ప్రవాహంలో కొట్టు కుపోయి నలుగురు యువకులు గల్లంతైన ఘటన పై మండల ఎస్సై కె.నాగరాజు స్పందించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొర్లుతున్న నేపథ్యంలో మండల ప్రజలు ఎవరూ కూడ చేపలు పట్టడానికి,ఈత కొట్టడానికి ఎవరూ వెళ్లద్దని తెలిపారు.రైతులు కూడ ఏరు దాటుతున్న సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏమైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని మండల ప్రజలను కోరారు.



# 90% సబ్సిడీ తో రైతులకు నాణ్యతతో కూడిన డ్రిప్ పరికరాలు పంపిణీకి చర్యలు

**కుప్పం,మేజర్ న్యూస్:** సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హబ్ లో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన పీడీ, ఏపిడి అధికారులు కుప్పం నియోజకవర్గంలోని అన్ని కంపెనీల డీలర్స్ తో శుక్రవారం సమావేశం జరిగింది. అందులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు 90% సబ్సిడీ తో రైతులకు నాణ్యత తో కూడిన డ్రిప్ పరికరాలు సకాలంలో రైతులకు చేర్చి వారికి అందుబాటులో వుండాలని సమావేశంలో తీర్మానించడం జరిగిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జీఎం రాజు పేర్కొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలి

**- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య -మునిపాలిటీ పరిధిలోని 9,12 వ వార్డులలో రచ్చబండ కార్యక్రమం**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సారధ్యంలో వైద్య కాలేజీ ప్రైవేటీకరణను నిరసస్తూ కోటి సంతకాల సేకరణను శుక్రవారం చేపట్టారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మేరకు కోటి సంతకాల సేకరణతో ప్రజా ఉద్యమా నికి శ్రీకారం చుట్టినట్లు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడు పేట మునిపాలిటీ పరిధిలోని 9,12 వ వార్డులలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్ద నుండి అభిప్రాయాలను అడిగి సంత కాలు సేకరించారు. ఈ సందర్భంగా సంజీవయ్య మాట్లాడుతూ చంద్రబాబు రాజకీయ కక్షతో వైద్య విద్యను పేద విద్యార్థులకు అందకుండా మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. వైసిపి హయాంలో ప్రజా ప్రయోజనార్థం తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందించాలని ఆశయంతో ప్రారంభించడమే కాకుండా 5 కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వచ్చారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుం డా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్ట డం జరుగు తుందని తెలిపారు. ప్రభుత్వం మెడి కల్ కళాశాలలను ప్రైవేటీకణ చేయడం తక్షణమే ఆపాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య డిమాండ్ చేశారు. ప్రజల నుంచి కోటి సంతకాలు సేకరించిన అనంతరం కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామ న్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకొచ్చాక మోసగిం చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కటకం దీపికా, నాయుడుపేట పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి ,వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి ,తంబీ రెడ్డి జనార్దన్ రెడ్డి గారు,మద్దాలి సోమశేఖర్ రెడ్డి ,నాయుడుపేట ఎంపీపీ కురుగుండ్ల ధనలక్ష్మి , ఓజిలి వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి ,జలధంకి వెంకటకృష్ణరెడ్డి ,చదలవడా కుమార్ , రాహుల్ రెడ్డి ,వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కటకం జయరామయ్య,నాయకులు, కౌన్సిలర్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిం చాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ "ప్రజా సమ స్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నగర మేయర్ ఎస్ అముద, ఎంఈ వెంకటరామి రెడ్డి, గుడిపాల ఎంపీడీవో శిరీష, చిత్తూరు రూరల్ ఎంపీడీవో శ్రీనివాసులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చిత్తూరు అర్బన్, గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాలకు సంబంధించిన పలువురు ప్రజలు తమ సమస్యలపైన వినతులు సమర్పించారు. హౌసింగ్, రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు సంబంధించి వినతులు అందించారు. పలు సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం నాటి కార్యక్రమంలో మొత్తం 12 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ శ్రీధర్, మున్సిపల్ డీఈ వెంకట రమణ, తెదేపా నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పల్లె వెలుగు బస్సులో పొగలు

- **కోట నుంచి నాయుడుపేటకు వస్తున్న వాకాడు డిపో పల్లె వెలుగు బస్సులో పొగలు**
- **తుమ్మూరులోని పాత తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చేసరికి బస్సు వెనుక టైర్ల బ్రేక్ డ్రమ్ములో నుంచి వ్యాపించిన పొగలు**
- **ప్రయాణికులను కిందకు దించేసి బస్సు నాయుడుపేటకు తరలింపు**
- **పొగలు రావడాన్ని గుర్తించి బస్సును ఆపేసిన డ్రైవర్**
- **ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు**



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** కోట నుంచి నాయుడుపేటకు వస్తు న్న వాకాడు పల్లె వెలుగు బస్సులో పొగ లు వ్యాపించిన సంఘటన ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేటలో తుమ్మూరు సమీపంలోని పాత తహశీల్దార్ కార్యాలయం వద్ద చోటు చేసుకుంది. బస్సు బ్రెక్ డ్రమ్ములో నుంచి పొగలు వస్తుండటాన్ని గుర్తించిన డ్రైవర్ బస్సును నిలిపి వేయడంతో ప్రమాదం తప్పింది. ప్రయాణికులను కిందకు దింపివేసి బస్సును ఆర్టీసీ బస్టాండ్‌కు తరలించారు.

# అక్టోబర్ 30వరకు స్పెషల్ ఆధార్ క్యాంపులు

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** అక్టోబర్ 30వ తేదీ వరకురాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల కోసం స్పెషల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ తెలిపారు. పాఠశాల విద్యార్థుల బయోమెట్రిక్ అప్డేటెడ్ కోసం స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.పెద్దపంజాణి మండలంలో శుక్రవారం 42 మంది విద్యార్థులకు బయోమెట్రిక్ అప్డేటెడ్ చేయించడం జరిగిందన్నారు.మండలంలో పెద్దారిగుంట, పెద్దపంజాణి, గుట్టూరు పాఠశాలల వద్ద స్పెషల్ ఆధార్ క్యాంప్స్ జరుగుతున్నాయని తెలిపారు. మండలంలో ఐదు నుండి 15 సంవత్సరాలలోపు వయసు కలిగిన461 పిల్లలకు,15 సంవత్సరాలు పైబడిన వాళ్ళు 30 మంది మొత్తం 491 మందిబయోమెట్రిక్ అప్డేటెడ్ కోసం ఉన్నారన్నారు. పెద్దపంజాణి మండల ప్రజా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న ఆధార్ క్యాంప్ ను ఎంపీడీవో బాలాజి , హెచ్ఎం బాబు రెడ్డి తో కలిసి పరిశీలించారు.



# నాపై ఎటువంటి కేసులు లేవు..ఇదంతా అసత్య ఆరోపణలు

**- సురుటుపల్లి ఆలయ చైర్మన్ పద్మనాభరాజు**



**సత్యవేడు, మేజర్ న్యూస్:** నాపై ఎటువంటి కేసులు లేవు,ప్రజలను తప్పుదోవ పట్టించేల ఇదంతా కొందరు సృష్టినని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజక వర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లి కొండేశ్వరస్వామి ఆలయ చైర్మన్ పద్మనాభరాజు స్పష్టం చేశారు.శుక్రవారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.తాను పదవి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత కొందరు కేసులు ఉన్నట్టు దుష్ప్రచారానికి తెరతీసారన్నారు. కోర్టు ఎక్కడ కూడా ఇందులో భాగమేనన్నారు.అయితే తనపై ఇప్పటివరకు ఎటువంటి కేసులు లేవని ఆయన కొట్టి పారేశారు.పైగా సంబంధం లేని కేసులు వేసి తనపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.పిచ్చాటూరు ఎంపీపీగా తన సతీమణి హయాంలో మండలాభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు.దీన్ని గుర్తించడం వల్లే ఉత్తమ ఎంపీపీగా తన సతీమణి ఢిల్లీలో అవార్డు కూడా అందు కున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.పిచ్చాటూరులో గత మూడు దశాబ్దాలుగా టిడిపి పార్టీకి సేవలు చేస్తూ వెన్నంటే ఉండిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయితే ప్రస్తుతం సురుటపల్లి ధర్మకర్తల మండలి నియామకంలో పోటీ తీవ్రంగా ఉన్న మరగదాంబికా వాల్మీకేశ్వరస్వామి( శివన్నకు) సేవలు చేసే భాగ్యం చైర్మన్‌గా నియమితులై తనను వరించడం పూర్వజన్మ సుకృతమన్నారు.ఈ నేపథ్యంలో ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు,స్వామి వారి దర్శనంలో భక్తులకు పెద్దపీట వేయడానికి తొలి ప్రాధాన్యత ఇస్తానన్నారు.అలాగే భక్తుల మధ్య త్వరలోనే జరగనున్న ప్రమాణ స్వీకారం సందర్భంగా కొత్తగా సిద్ధం చేసిన రథం తిప్పడా నికి మాడ వీధుల్లో సిమెంట్ రోడ్లు నిర్మించడానికి నియోజ వర్గ టిడిపి కార్యక్రమాలక సమన్వయకర్త శంకర్ రెడ్డి ముందుకు వచ్చారన్నారు. అయితే ఆలయ పవిత్రను దెబ్బతీసే విధంగా ఎవరైనా సరే దుష్ప్రచారానికి తెర తీస్తే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. సాంప్రదాయ బద్ధంగా ఆలయంలో నిర్వహించాల్సిన పూజా కార్యక్రమాలు అన్ని సక్రమంగా నిర్వహిస్తామన్నారు. ఇందుకు ధర్మకర్తల మండల సభ్యులు,ఆలయ సిబ్బంది,భక్తులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు హంసరుద్రయ్య కవిత చంద్రశేఖర్ నెల్సన్ మండేలా,ఆలయ ప్రధానార్చకులు కార్తికేశన్ తదితరులు ఉన్నారు.

# సోషల్ మీడియాలో వార్తకు స్పందించిన ఎమ్మెల్యే

**- ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటుకున్న వైనం**
**- బాధితురాలు జోజమ్మ కు అండగా జీడీ నెల్లూరు ఎమ్మెల్యే**



**ఎస్‌ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం లోని ఎస్ ఆర్ పురం దళిత గ్రామానికి చెందిన జోజమ్మ పూరి గుడిసెలో నివాసం ఉంటుందే రాత్రి కురిసిన వర్షానికి పూరి గుడిసె కూలిపోయింది. దీనిని స్థానికలు సోషల్ మీడియా లో పూరి గుడిసె కూలి దిక్కుతోచని స్థితిలో ఆమె రోడ్డుపై నిలిచిన జోజమ్మ ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ వెంటనే స్పందిస్తూ వారికి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి 50 వేల రూపాయల చెక్కును అందించే విధంగా చేపట్టారు. అదేవిధంగా ఎన్టీఆర్ గృహ కల్పన భరోసా కింద ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు దీంతో ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ కు జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజల సమస్యలే పరిష్కారం అంటూ నియోజకవర్గ ప్రజలు మన్నలను పొందుతున్నారు.గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి బాటలో నడిపిస్తూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను పరిష్కరించడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కుప్పం మున్సిపల్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టినట్లు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని ప్రధాన కాలువలలో 40 రోజుల్లోపు తొలగింపు పూర్తవు తుందని కమిషనర్ తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మున్ని పాలిటీ పరిధిలోని అన్ని కాలువలను శుభ్రం చేయడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయ న తెలిపారు. మురుగునీటి కాలువల్లో దోమలు వృద్ధి చెంద కుండా మలాథియన్ స్ప్రే, బ్లీచింగ్ పౌడర్ వేస్తున్నారు. మురుగు కాల్వలను శుభ్రం చేసి నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకున్నారు. దోమల బెడదను నివారించడానికి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బుట్టల్లోనే వేయాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# వరదయ్యపాలెం ఎంపీపీ పద్మప్రియ రాజీనామా

## ఎంపీపీగా వైసీపీ కన్వీనర్ దయాకర్ రెడ్డి సతీమణి హేమలతకి మార్గం సుగమం



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం ఎంపీపీ దామోదర్ రెడ్డి సతీమణి పద్మప్రియ ఎట్టకేలకు పదవికి రాజీనామా చేశారు. మరో ఏడాది మాత్రమే పదవీకాలం ఉండటంతో చివరి దశలో తన సతీమణి హేమలతని ఎంపీపీ చేయాలని నాయుడు దయాకర్ రెడ్డి నిర్ణయించుకున్నారు. ఇరువురి మధ్య సయోధ్య కుదరక పోవడంతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి నూకతోటి రాజేష్ జోక్యం చేసుకుని ఇరువురి మధ్య సయోధ్యకుదర్చడంతో పాటు రాజీనామా చేసేలా దామోదర్ రెడ్డిని ఒప్పించడంతో ఎంపీపీ పదవికి పద్మప్రియ రాజీనామా చేశారు. దీంతో ఎంపీపీగా దయాకర్ రెడ్డి సతీమణి హేమలతని ఎంపీపీగా ఎన్నుకునేందుకు రంగం సిద్ధమైంది.

# యూరియా పంపిణిపై ఆకస్మిక తనిఖీ

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని బంగారమ్మపేట గ్రామ పంచాయతీలో యూరియా పంపిణిపై జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.ప్రసాద్ రావు శుక్రవారం రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులు యూరియా పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.రైతులకు సకాలంలో యూరియా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రతి ఒక్క రైతు యూరియా పంపిణి కార్డు తప్పనిసరిగా తీసుకోవాలన్నరు. రైతులకు వ్యవసాయం పట్ల ఏమైనా సమస్య ఉంటే అధికారులు ద్రుష్టికి తీసుకొని రావాలన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ విప్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వర్గంలో ప్రజలతో మమేకమయ్యారు శుక్రవారం దుబాయ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయ్యారు. మన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సాధ్యం.

# మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం తెలుగు దేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



మహోత్సవం జరుగుతుందని ఏర్పేడు మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పి.నాగరాజు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విశిష్ట అతిథిగా విచ్చేసి, వారి చేతులు మీదుగా ప్రారంభిస్తారు. శనివారం సాయంత్రం నాలుగు గంటల కు ఏర్పేడు మండలం హెచ్‌పి గ్యాస్ గోదాం ఎదురుగా తెలుగు దేశం పార్టీ కార్యాలయం ప్రారంభమవుతుందని తెలిపారు. పట్టణ, మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరారు.

# కృష్ణాపురం జలాశయంలో రెండు గేట్లు ద్వారా నీటి విడుదల

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరం మండలం ఆమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయం మొదటి, రెండవ గేట్లు ఒక అడుగు పైకి లేపి 2000 క్యూ సెక్కుల నీటిని విడుదల చేసిన ఏఈ రాజీవ్ భాస్కర్ తెలిపారు. రాత్రి కురిసిన భారీ వర్షానికి నీరు చేరడంతో గేట్లు ద్వారా సముద్రానికి విడుదల చేశారు. అయితే కృష్ణాపురం జలాశయం కింద కుడి ఎడమ కాలువలు 16 చెరువులకు నీరు నింపవలసి ఉండగా కుడి,ఎడమ కాలువలు



పూడిపోవడంతో నీరు పంపడానికి వీలులేకుండా సముద్రానికి నీరువిడుదల చేశారు. వర్షాలు పడక ముందుగా కుడి ఎడమ కాలువలు మరమ్మతులు చేసి ఉంటే నీటిని చెరువులకు విడుదల చేసేవారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుడి,ఎడమ కాలువలు బాగు చేసి చెరువులకు నీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, నీటిపారుదలశాఖ అధికారులు ఎప్పటికప్పుడు డ్యామ్‌ని పరిశీలిస్తున్నారు.

# అపోలో టైర్ల పరిశ్రమ బస్సులను అడ్డగించిన స్థానికులు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం మండలం చిన్నపాండూరు ఏపీఐఐసీ పరిధిలో ఉన్న అపోలో టైర్ల పరిశ్రమకు చెందిన కార్మికులను తరలించే బస్సులను స్థానిక ప్రజలు అడ్డగించారు. వివరాల్లోకి వెళితే ఇటీవల నాలుగు రోజుల క్రితం అదే పరిశ్రమకు చెందిన బస్సు ప్రైవేట్ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటో బోల్తాపడగా అందులో ప్రయాణిస్తున్న కార్మికులకు గాయాలయ్యాయి. పరిశ్రమ యాజమాన్యం చొరవచూపి దెబ్బతిన్న ఆటో, ప్రమాదానికి గురైన ఆటోలో ప్రయాణిస్తున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితుల గురించి స్పందించక



పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన బాధిత ఆటో యాజమాన్యం, గాయాల పాలైన స్థానిక కార్మికుల కుటుంబ సభ్యులు శుక్రవారం మధ్యాహ్నం అపోలో పరిశ్రమ బస్సులను అడ్డగించి నిరసన తెలిపారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా కోటి సంతకాలు సేకరణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు శ్రీకాళహస్తి సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఒకటివ వార్డు వీయంపల్లి నుంచి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో మొదటి వార్డు వీ యం పల్లి నుంచి వైయస్సార్సీపి పార్టీ కార్యక్రమం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ఇచ్చి ఆ రాజ్యాంగం ప్రకారం ఒక దళితుడు డాక్టర్ ఒక ఇంజనీర్, ప్రొఫెసర్ అయ్యేవిధంగా ఆలోచనతో రాజ్యాంగం రాస్తే ఎంబీబీఎస్ అనేది ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు వస్తే కేవలం ఒక్క రూపాయితో ఎంబిబిఎస్‌ని పూర్తి చేయవచ్చు. అదే చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేస్తున్న ప్రైవేటీకరణ వల్ల అక్కడ సీట్ కావాలి అంటే కనీసం ఐదు నుంచి రూ.6కోట్లు కావాల్సి వస్తుంది. అంత మొత్తంలో డబ్బులు పెట్టాలంటే కేవలం కోటీశ్వరుల వద్దనే ఉంటుందని తెలిపారు. పేదవారికి ఎంబీబీఎస్ అనే సీటు దూరమవుతుంది. అదేవిధంగా ఉచితంగా విద్య అందిస్తే ఆ విద్య చదువుకున్న వైద్యుడు ఉచితంగా సేవ చేసిన ఆలోచన కలుగుతుందన్నారు. ఈ యొక్క ఉద్దేశంతోనే వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రంలో దాదాపు 17మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని ఆ సంకల్పం పెట్టుకుని చేసుకున్నప్పుడు మధ్యలోనే ఆగి పోయినది ప్రభుత్వం మారినప్పుడల్లా ఆగిపోయిన పనులను పూర్తి చేయాలని కానీ జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసినాడు కదా అని అనుకుంటా పోతే ఈ రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలలు అనేది ఉండవు నిరంకుశమైన వ్యక్తిత్వం చంద్రబాబు నాయుడుకి జ్ఞానోదయం కలగాలంటే మన గవర్నర్కి కోటి సంతకాలతో మన యొక్క బాధంతా కూడా తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు నాయకులు పసల రమణయ్య, పసల సురేష్, పసల రామచంద్రయ్య, పసల కమలాకర్, సిఆర్‌టి ప్రసాద్. పసల ఈశ్వరయ్య. పసల కృష్ణయ్య, పట్టణ నాయకులు షేక్ సిరాజ్ భాష, పటాన్ ఫరీద్, సూరా సురేష్, ఉత్తరాది శరవణ కుమార్, మునికృష్ణారెడ్డి, పులి రామచంద్ర, కమి వెంకటేశ్వర్లు, కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, ఆవుల శ్రీనివాసులు, కాగితాల వెంకటాచలం, పసల నాగరాజు, కూలి నవీన్.నక్క రమణ య్య. నక్క శేఖర్.నక్క మనోహర్. నక్క గోపి. పసల మోహన్ కృష్ణ. మాస్. పసల సోము. పసల పవన్. కూలి భాను.కూలి గంగయ్య. అర్ధమాల లోకేష్ పసల యుగంధర్. కయ్యూరి కోదండం. కొబాకు శంకర్. నాగరాజు వర్మ. పసల తిరుపాలు పైపురీ మహేష్. పసల లల్లీ కృష్ణ పసల దేవేంద్ర సాగర్. పసల శివ. పసల సుజిత్, పసల గోవర్ధన్. కూలి సాయి పాల్గొన్నారు.

# కూటమి మెడలు వంచైనా ప్రైవేటీకరణను అడ్డుకుంటాం : మాజీ ఎమ్మెల్యే కిలివేటి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కూటమి మెడలు వంచైనా ప్రైవేటీకరణ



ను అడ్డుకుంటాం అని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో శుక్రవారం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 28న చేపట్టిన ప్రజా ఉద్యమ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను పార్టీ నాయకులతో కలసిమాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్‌కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు సీఎం చంద్రబాబు అప్పనంగా కట్టబెట్టడాని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రైవేట్‌కు అప్పగిస్తున్నామంటూ వాటిని మంత్రులు, ఎమ్మెల్యేలు జోరుగా విక్రయిస్తున్నారని మండిపడ్డారు. 14ఏళ్ళు సీఎంగా పనిచేసిన అని చెప్పుకునే చంద్రబాబురాష్ట్రానికి ఇప్పటివరకు ఒక్క మెడికల్ కళాశాలను తీసుకురాలేకపోయారని విమర్శించారు.పది మెడికల్ కళాశాలను పూర్తి చేయాలంటే రూ.4800కోట్లు ఖర్చు అవుతుందని, మూడు లక్షల కోట్ల బడ్జెట్ గల రాష్ట్రంలో ప్రజారోగ్యానికి ఈ మొత్తాన్ని ఖర్చు చేయలేరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలోనే 175 నియోజకవర్గాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.రాజకీయ కక్షతో సీఎం చంద్రబాబు వైద్యవిద్యను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను తన అనుచరులకు కట్టబెట్టడం ద్వారా చంద్రబాబు వేల కోట్ల దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు ఈ నెల 29వ తేదీన చేపట్టి తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాలు అందజేయనున్నామని ప్రకటించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వైఎస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక , నాయుడుపేట పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి ,వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి ,తంబీ రెడ్డి జనార్ధన్ రెడ్డి గారు,మద్దాలి సోమశేఖర్ రెడ్డి ,నాయుడుపేట ఎంపీపీ కురుగుండ్ల ధనలక్ష్మి, ఓజిలి వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, జలద్ధంకి వెంకటకృష్ణరెడ్డి ,చదలవడా కుమార్, రాహుల్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోలా విశాలాక్షికి ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం బలిజ సేన ఆధ్వర్యంలో బలిజ సోదరీమణి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సతీమణి కోలా విశాలాక్షికి శ్రీకాళహస్తీశ్వరా స్వామీ దేవాలయం పాలకమండలి సభ్యురాలుగా ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో బలిజ సేన శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్షులు కుప్పాల వెంకటేష్ (డుమ్ము రాయల్), బలిజ సేన పట్టణ అధ్యక్షులు జాజాల వెంకట ముని, బలిజ సేన పట్టణ ప్రధాన కార్యదర్శి రమణగారి అనిల్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధులు గారి ప్రసాద్, దండి రాఘవయ్య బొక్కిసం వెంకట్రామయ్య ఎల్ఐసి సుబ్బారావు ఉప్పు కృష్ణయ్య, నరేంద్రబాబు ప్రేమలత, భారతి, శైలజ, పసుపులేటి నాని, గిరిధర్, పూల కృష్ణయ్య, రిటైర్డ్ ఏఎస్ఐ ప్రసాద్, టౌన్ బ్యాంక్ భాస్కర్ రామానుజపల్లి నుంచి శివకుమార్ కలవగుంట నుంచి భాస్కర్ బొక్కిసం ముని సుబ్బయ్య పనబాక వెంకటేష్ కిట్టు, దుమ్ము రాయల్, జాజాల ముని, రమణ గారి అనిల్, పేట జనసున్న సుధాకర్ అనూష అనిత, దర్వాజా సుధాకర్ శ్రీనివాసులు శ్రీపురం సుధాకర్, వజ్రం కిషోర్ బిజె.ప్రసాద్, గుర్రప్ప శెట్టి, ఖాదర్ బాషా, శ్రీనివాసులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ కుట్రలను కోటి సంతకాలతో తిప్పికొట్టాలి

**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**
**-ప్రజల ఆరోగ్యంపై వ్యాపారం చేయొద్దు**
**- ప్రభుత్వ కళాశాలలు ప్రజల సొత్తు**
**-ఆరోగ్యశ్రీ నిర్వీర్యం - పేదల వైద్య సేవలకు తాళం వేసిన కూటమి ప్రభుత్వం...**
**-వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటికీ సంక్షేమం**



**ఓజిలి, మేజర్ న్యూస్:** ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చే కూటమి ప్రభుత్వ కుట్రలను కోటి సంతకాలతో తిప్పికొట్టాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు.ఓజిలి మండలంలోని గద్దగుంట గ్రామంలో శుక్రవారం వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "కోటి సంతకాల ఉద్యమానికి రాష్ట్ర వ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతోందన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చారని నాడు-నేడు పథకంతో పాఠశాలల రూపురేఖలు మార్చారని కొనియాడారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు పరిపాలన మోసపూరితంగా సాగుతుందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పంగనామాలు పెట్టారని ఆరోపించారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా కేంద్రంతో పోరాడి 17 మెడికల్ కళాశాలను తీసుకువస్తే, వాటిని కుట్రపూరితంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కుట్రపూరిత పన్నాగం పన్నుతున్నారని. పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసేందుకు తెగబడుతున్నారని మండిపడ్డారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన 17 మెడికల్ కళాశాలలను నేటి కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూస్తోందని అందుకు వ్యతిరేకంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాధ్ రెడ్డి , వైయస్సార్సీపీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి , నాయుడుపేట ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి , వైయస్సార్సీపీ ఓజిలి మండల సీనియర్ నాయకులు ప్రభాకర్ రాజు, గద్దగుంట సర్పంచ్ ప్రసాద్ ,వైఎస్ఆర్సీపీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులు ఆధార్‌ను అప్డేట్ చేసుకోవాలి

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** ప్రభుత్వం చేపట్టిన విద్యార్థుల ఆధార్ అప్డేట్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు. రొంపిచెర్లలో ఉచిత ఆధార్ అప్డేట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొదటి విడతగా రొంపిచెర్ల మండలంలోని, రొంపిచెర్ల ఆకాష్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ప్రారంభించడం జరిగిందన్నారు. 5 నుండి 15 సంవత్సరాలలోపు విద్యార్థులకు వేలిముద్రలు, కంటి కిరణాలు, ఫోటో లను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక విద్యార్థి వారి ఆధార్ ను తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, తల్లికి వందనం వంటి పథకాలకు, అపార్ ఐడి కి ఆధార్ అప్డేట్ అవసరమని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు అనసూయ, కిరణ్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను డిప్యూటీ డైరెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండలంలోని రొంపిచెర్ల గ్రామపంచాయతీ కేజీబీవీ పాఠశాలను కేజీబీవీ పాఠశాల డిప్యూటీ డైరెక్టర్ దేవరాజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సామర్థ్యాన్ని గురించి ఆరా తీశారు. కేజీబీవీ పాఠశాలలో గత ఏడాది షైనింగ్ స్టార్ అవార్డు తీసుకున్న ఇంటర్ విద్యార్థిని ని అభినందించారు. అలాగే పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది కూడా విద్యార్థినులు బాగా చదివి పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. తరగతి గదులను, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం రుచి చూశారు. విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని సుజాత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఉదయం బిజెపి నాయకులు కోలా ఆనంద్ సతీమణి కోలా విశాలాక్షి శ్రీ మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానంలో ఎమ్మెల్యే వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ఈవో బాపిరెడ్డి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. కాగా సాయంత్రం లక్ష్మమ్మ, వాకచర్ల గుర్రప్ప శెట్టి, గాదిపాకుల గోపీనాథ్ లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ఈవో బాపిరెడ్డి, బిజెపి నాయకులు కోలా ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.





## ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని కారు ఢీకొని ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన తిరుపతి- మదనపల్లి జాతీయ రహదారిలోని రొంపిచెర్ల మండలం మాట్లోల్లపల్లి వద్ద శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి... అన్నమయ్య జిల్లా వెంకటాద్రి ఇండ్లకు చెందిన సూర్య (35) ద్విచక్ర వాహనంలో పీలేరు నుంచి తిరుపతికి వెళుతుండగా, పీలేరు నుంచి తిరుపతికి వేగంగా వెళుతున్న గుర్తు తెలియని కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో సూర్య కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 కు సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రొంపిచెర్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**రేణిగుంట, మేజర్ న్యూస్ :** రేణిగుంట పట్టణంలో గత మూడు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా జలమయమైన ప్రాంతాలను శుక్రవారం శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పర్యటించారు. అధికారులతో కలిసి వర్షపు నీరు చేరిన ప్రాంతాలను పరిశీలించిన ఆయన,ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు.ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా,నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని,వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండలం అధికారులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు



**తొట్టంబేడు, మేజర్ న్యూస్**
తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయంలో మండలం సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎం.పీ.పీ ఉన్నం నిర్మల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండలం తహసిల్దార్ భారతి మాట్లాడుతూ మండలంలో మొత్తం 13000 మంది రేషన్ కార్డుల లబ్ధిదారులు ఉన్నారని , 200 మంది నూతన రేషన్ కార్డులు కోసం దరఖాస్తులు చేసుకున్నారని తొందర్లోనే వారికి అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సి.డి.పి.ఓ శాంతి దుర్గ మాట్లాడుతూ మండలంలో అంగన్వాడి భవనాలు కొన్ని శిథిలావస్థకు చేరుకున్నాయని నూతన భవనాలు నిర్మించాలని ఉన్నతాధికారులకు అధికారులకు నివేదికలు పంపి ఉన్నామని అన్నారు. అప్పటివరకు ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాల్లో అంగన్వాడి కేంద్రాలు నడుస్తాయని తెలిపారు. అలాగే వ్యవసాయ అధికారి సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రబీ సీజన్లో రైతులకు అవసరమయ్యే యూరియా ప్రస్తుతం రేణిగుంట గోడౌన్లో 7000 మెట్రిక్ టన్నులు యూరియా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రైతులు తప్పనిసరిగా ఈ క్రాఫ్ట్ నమోదు చేసుకోవాలని ప్రభుత్వం రైతులకు అందించే కార్డులు ద్వారానే యూరియా పంపిణీ చేయబడుతుందని తెలిపారు. యూరియాను కొనుగోలు చేయడం కోసం రైతులు ఎరువుల దుకాణాల దగ్గరకు వెళితే యూరియాతోపాటు కాంప్లెక్స్ ఎరువులు కొనాలని రైతులను ఏ దుకాణా దారులైన ఇబ్బంది పెడితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. అటువంటి వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్డబ్ల్యూఎస్, ఆర్. అండ్.బి అధికారులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అర్చన దేవి, వైస్ ఎంపీపీ గెరిటారెడ్డి, వైస్ ఎంపీపీ కన్నలి మల్లీశ్వరి, కో ఆప్షన్ మెంబర్ ప్రేమ్ కుమార్, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కంద మూడి శివకుమార్ పేర్కొన్నారు. మండలం లోని జీపాపాటూరు గ్రామ పంచాయతీ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ ప్రవేశ పెట్టిన స్వచ్ఛత హీ సేవాకార్యక్రమంలో భాగంగా అధికారులు ఆధార్ మొబైల్ క్యాంప్‌ను ప్రారంభించారు.



పంచాయతీ పరిధిలోని ప్రజలు హాజరై ఆధార్ అప్‌డేట్ చేయించుకున్నారు. ఆధార్ లేని చిన్న పిల్లలకు కొత్తగా నమోదుచేశారు. శనివారం దొడ్లవారి మిట్ట గ్రామం నందు ఆధార్ క్యాంప్ నిర్వహిస్తామన్నారు .గ్రామ ప్రజలు ఈ అవకాశంని సద్వినియోగం చేసుకోవాలన్నరు.

## నాదెళ్ల మనోహర్‌కి పేట బ్రదర్స్ ఘన స్వాగతం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి జనసేన పార్టీ



పీఏసీ అధ్యక్షులు నాదెండ్ల మనోహర్‌కి రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళ హస్తి పేట బ్రదర్స్ మిత్రబృందం ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, మణి, నవీన్, కల్లిపూడి వెంకటేష్, సాయి, వెంకటేష్, రాజా, పసల ఎలిషా, గోపి,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## బాలకృష్ణయ్య కుటుంబాన్ని ఓదార్చిన బిజెపి ఇన్‌చార్జ్ రాజేంద్రన్

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** వై బాలక్రిష్ణయ్య(56) కుటుంబాన్ని జీడి నెల్లూరు బిజెపి ఇన్చార్జ్ రాజేంద్రన్ ఓదార్చారు శుక్రవారం ఎస్ఆర్‌పురం మండలం మేదవాడ గ్రామానికి చెందిన బాలక్రిష్ణయ్య ఈనెల 12 తేదీ రాత్రి మృతి చెందారు, బాల క్రిష్ణయ్య మృతి చెందిన రోజు తాను అందుబాటులో లేని కారణంగా ఈరోజు



బాలక్రిష్ణయ్య చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. అలాగే వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపిమండల అధ్యక్షుడు జ్యోతి, వెంకటేష్‌యాదవ్, వరదయ్య లోకయ్య కుప్పయ్య పాల్గొన్నారు.

## మండలం ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ



వర్షాలకు శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా చెరువులు, వాగులు వంకలు దగ్గర అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో బయటికి రావాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రావెళ్ల ముని రాజా నాయుడు మండల ప్రజలను కోరారు. ఆయన మాట్లాడుతూ తుఫాన్ పట్ల మండల ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని, మీ పంచాయతీకి సంబంధించిన గ్రామాలలో భారీ వర్షాలకు ఇల్లులు గాని, గ్రామాల్లో రోడ్లు గాని సమస్యలు ఉంటే ఆ పరిధిలో ఉన్న సంబంధిత అధికారులకు తెలియపరచాలని, సమస్యను పరిష్కరిస్తారని, మండల ప్రజలకు తెలియజేశారు.

## కుటమి ప్రభుత్వం ప్రజవ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే పోస్టర్ ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈనెల 28



వతేది జరగబోయే వైయస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ను శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి శ్రీకాళ హస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని తెలిపారు. వైసీపీ కార్యకర్తలు వైయస్సార్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ కార్యకర్తలు అందరు వైయస్సార్ పార్టీ కార్యక్రమాలు ప్రతి గ్రామానికి తెలియజేయాలని కోరారు. శ్రీకాళహస్తి నియోకవర్గంలో అన్ని పంచాయతీలు నుంచి కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమం విజయవంతం అయ్యే విధంగా ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాజి శరవణ కుమార్, మున్నా రాయల్, గోరా, మైనార్టీ సెల్ అధ్యక్షులు పటాన్ ఫరీద్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, ఆర్మార్డ్ శంకర్, యువజన విభాగ అధ్యక్షులు మునికృష్ణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ముత్తు, ఫజల్, ఆరిఫ్, అస్లాం, జూమ్లేష, నాగేంద్ర, జీవీకే రెడ్డి, జై కృష్ణారెడ్డి, ఫిరోజ్, సుహేల్, పసల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలి : మంత్రి నాదెండ్ల మనోహర్ సూచన

**తిరుపతి, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం పద్మావతి అతిథి గృహములో చిత్తూరు ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన జనసేన పార్టీ నాయకులతో, కూటమి నేతలతో మంత్రి సమావేశం అయ్యారు. ఉమ్మడి జిల్లాలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవలసిన చర్యలు, సభ్యత్వ నమోదు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉండాలని వాటిపై సుదీర్ఘంగా చర్చించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి పార్టీలు విజయవంతమయ్యేందుకు జనసేన పార్టీకి చెందిన ప్రతి నాయకుడు ప్రజలతో మమేకం కావలసిన సమయం ఆసన్నమైంది అన్నారు.



**నేడు శ్రీవారిని దర్శించుకోనున్న మంత్రి...** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం తెల్లవారుజామున శ్రీ వెంకటేశ్వర స్వామిని వీఐపీ బ్రేక్ సమయంలో దర్శించుకొనున్నారు. అలాగే 26వ తేదీ శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలి చైర్మన్ సాయికుమార్, పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు రేణిగుంట విమానాశ్రయంలో శుక్రవారం రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డిలు ఘనస్వాగతం పలికారు. వారితో పాటు చిత్తూరు ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు కూటమి నాయకులు కడప జిల్లా కు చెందిన నేతలు ఆయనను కలిశారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వై.యస్ఆర్‌సీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ



నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి సూచనలతో స్థానిక నేదురుమల్లి నివాసం నందు వెంకటగిరి నియోజకవర్గ నాయకులు మరియు కార్యకర్తలు ఈ నెల 28వ తేదీన ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గ కేంద్రంలో జరిగే ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించారు. వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వెంకటగిరిలోని నేదురుమల్లి బంగ్లా దగ్గర నుంచి ఎం.ఆర్.ఓ కార్యాలయం వరకు వెంకటగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన ర్యాలీగా వెళ్లి అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వైయస్సార్సీపి కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, తిరుపతి జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, వెంకటగిరి నియోజకవర్గ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తూనికలు, కొలతలు శాఖ తనిఖీలు

**పలమనేరు మేజర్‌న్యూస్:** తూనికలు, కొలతల శాఖ ఇన్స్పెక్టర్ రమాదేవి శుక్రవారం పలమనేరు మండలంలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేశారు. కొలమాసనపల్లిలోని చికెన్ షాపులు, జనరల్ స్టోర్స్‌లలో ఉన్న వేయింగ్ మిషన్లను పరిశీలించి ప్రభుత్వ సీలును ముద్రించారు. దుకాణదారులతో మాట్లాడుతూ కొలతల విషయంలో వినియోగదారులను మోసగించే ప్రయత్నం చేస్తే వారికి భారీ జరిమానాలు విధించడమే కాకుండా కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో ఆమెతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు తుఫాను ముప్పు

**బంగారుపాళ్యం, సూర్యన్యూస్:** మండలంలో ఈనెల 27న బంగాళాఖాతంలో ఏర్పడనున్న సైక్లోన్. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం. రేపటికి వాయుగుండంగా మారి బలపడే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు వారం రోజులపాటు భారీ వర్షాలు. మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరిక. నేడు రాయలసీమ, దక్షిణ కోస్తాకు భారీ వర్ష సూచన తెలియజేయుచున్నారు.

## మండలంలో ఎమ్మెల్యే పులివర్తి నాని సుడిగాలి పర్యటన





**ఎర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** ఎర్రావారిపాలెం మండలంలో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని సుడిగాలి పర్యటన చేశారు. గత 4 రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నిండిన చెరువులు, మొరవ లను పరిశీలించారు. అలాగే మండల పరిధిలోని గంగిరెడ్డి చెరువును పరిశీలించారు. రానున్న 24 గంటలలో జిల్లా వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షం నిలిచిన వెంటనే ఇప్పటి వరకు వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను అధికారులు గుర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, పార్లమెంటు కార్యదర్శి మధు, యూత్ ప్రెసిడెంట్ నిరంజన్, చిత్తూరు పార్లమెంట్ కన్వీనర్ మల్లూరి దేవి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఉపాధ్యక్షురాలు శివ రాణి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కుంభ నాగరాజ, రైతు కార్యదర్శి ప్రసాద్ నాయుడు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిన్నప రెడ్డి, కేశవులు నాయుడు, జైపాల్ రెడ్డి, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.